

16లో


కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి : ఎస్పీ అశోక్ కుమార్



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 05, నవంబర్ 2026 16 పేజీలు



చట్టం దృష్టిలో..

జమ్మికుంట, హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది కోట్ల రూపాయల రైతుల శ్రేయస్సు కోసం అప్పులు చేసి రైతులు పండించిన వరిధాన్యాన్ని నేరుగా రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధరలకు (ఎంఎస్పి) ఐకెపి, వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ప్రభుత్వం, పారాబాయిల్డ్, రా రైస్ మిల్లర్లకు యడాదికి రెండు సార్లు కస్టం మిల్లింగ్(సిఎంఆర్) కింద మిల్లర్లకు వేలాది క్వింటాళ్ల ధాన్యం కేటాయించగా, ఆ ధాన్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమ్ముకుని కొట్లు గడించిన వారు కొందరు..? సన్నధాన్యాన్ని అమ్ముకుని ఆ ధాన్యం స్థానంలో దొడ్డు బియ్యం అధికారుల అండదండలతో పెట్టిన వారు మరికొందరు.


జైలుకు వెళ్లిన మిల్లర్లను.. కస్టడిలోకి తీసుకున్న సిఐడి అధికారులు..

జమ్మికుంటలో సీన్ రీ కన్స్ట్రక్షన్...

2లో

దొరికిన వారు దొంగలా...?

దొరకని వారు దొరలా...?



టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజుల భారం నాదే..

ఈ ఏడాది సైతం టెన్త్ విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లిస్తా.

IO వేల మంది విద్యార్థులకు పైగా లబ్ధి

ఇప్పటికే టెన్త్ విద్యార్థులకు ఉచితంగా బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి. సర్కారీ స్కూళ్లలో టాయిలెట్స్, అదనపు గదుల నిర్మాణాన్ని చేపట్టిన బండి సంజయ్..


ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కేంద్ర మంత్రి లక్ష్యం

5లో

ప్రభాతవార్త, కరీంనగర్, ప్రతినిధి : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులందరికీ ఈ ఏడాది సైతం ఎగ్జామ్ ఫీజు చెల్లించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు. తెలంగాణ ప్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(తపస్) కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అన్నపునేని తిరుపతిరావు, జారతి నర్సయ్య 5 రోజుల క్రితం కేంద్ర మంత్రిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.

అర్హులైన పేదింటి ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



2లో

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వెల్గటూర్ ప్రభాత వార్త

బోధనలో ఏఐతో కొత్త ఆవిష్కరణలు

ఉపాధ్యాయుల మేధస్సుకు సాంకేతికత తోడైతే మెరుగైన విద్య.. రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ సి. పార్థసారథి



2లో

ప్రభాతవార్త, కరీంనగర్, ప్రతినిధి : మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషిస్తుందని విశ్రాంత ఐఏఎస్ అధికారి, రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ సి. పార్థసారథి అన్నారు.

ప్రతి ఖాతాదారుడికి అర్హత మేరకు ఓడీ..

రూపే కార్డులతో ప్రమాద బీమా ప్రయోజనాలు!

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

బ్యాంకర్లకు ఆదేశం

డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో బ్యాంకుల పనితీరుపై సమీక్ష



IIలో

చట్టం దృష్టిలో..

దొరికిన వారు దొంగలా...? దొరకని వారు దొరలా...?


జైలుకు వెళ్లిన మిల్లర్లను.. కస్టడీలోకి తీసుకున్న సిఐడి అధికారులు..

జమ్మికుంటలో సీన్ రీ కన్స్ట్రక్షన్...

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది కోట్ల రూపాయల రైతుల శ్రేయస్సు కోసం అప్పులు చేసి రైతులు పండించిన వరిధాన్యాన్ని నేరుగా రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధరలకు (ఎంఎస్పి) ఐకెపి, వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ప్రభుత్వం, పారాబాయిల్డ్, రా రైస్ మిల్లర్లకు యడాదికి రెండు సార్లు కస్టం మిల్లింగ్(సిఎంఆర్) కింద మిల్లర్లకు వేలాది క్వింటాళ్ల ధాన్యం కేటాయించగా, ఆ ధాన్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమ్ముకుని కొట్లు గడించిన వారు కొందరు..? సన్నధాన్యాన్ని అమ్ముకుని ఆ ధాన్యం స్థానంలో దొడ్డు బియ్యం అధికారుల అండదండలతో పెట్టిన వారు మరికొందరు.. మొత్తానికే సంవత్సరాల తరబడి కొట్లాది రూపాయల ధాన్యం అమ్ముకుని చేతులెత్తిసిన వారు ఇంకోందరు ఉన్నట్లు రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్, సిఐడి అధికారుల నిఘా వర్గాల విచారణలో వెల్లడైనప్పటికి గత నెల 25వ తేదిన కేవలం నాలుగు జిల్లాల పరిధిలోనే 16మంది రైస్ మిల్లర్లను సిబి సిఐడి అధికారులు వారి మిల్లులపై కేసులు నమోదు చేసి మిల్లు యజమానులను అరెస్టులు చేసి ఆయా జిల్లాల పరిధిలో జైళ్లకు పంపిన సంఘటన రాష్ట్రంలో సర్వత్ర వ్యాపార వర్గాలను ఒక కుదుపు కుదిపివేసింది. ఆ రోజు సిఐడి అధికారులకు దొరికిన మిల్లర్లను దొంగలుగా పరిగణించారు..? దొరకని మిల్లర్లు దొరల్లాగా.. వైట్ కాలర్ నేతలతో రాష్ట్ర రాజదాని, జిల్లా కేంద్రాలలో సంచరిస్తున్నారు.

ఇది ఇలా ఉండగా..

కరీంనగర్ జిల్లా సిఐడి అధికారులు 12రోజుల క్రితం జమ్మికుంట పట్టణం నుండి ముగ్గురు మిల్లర్లను, హుజూరాబాద్ పట్టణం నుండి ఒకరిని అరెస్టు చేసి జైలుకు పంపిన విషయం విధితమే. సిఐడి అధికారుల విచారణలో



ఎక్కడ సమస్య పరిష్కరం కాలేదో.. కథ సారాంశాన్ని నివృత్తి చేసుకునేందుకు తలలు పట్టుకున్న అధికారులు కోర్టులో పిటిషన్ వేసి కరీంనగర్ జైల్‌లో ఉన్న మిల్లర్లను మంగళవారం 48గంటలు కస్టడీలోకి తీసుకున్నట్లు ప్రభాతవార్తకు అందిన విశ్వాసనీయ సమాచారం ద్వారా తెలిసింది..? అదుపులోకి తీసుకున్న సిఐడి అధికారులు బుధవారం ఉదయం ముగ్గురు మిల్లు యజమానులను వారి వాహనాలలో ఎక్కించుకుని జమ్మికుంటలోని సంబంధిత మిల్లులకు వారిని తీసుకెళ్లి కేసుకు సంబంధించిన సీన్స్‌ను రీ కన్స్ట్రక్షన్ చేసినట్లు తెలిసింది..? సిఐడి అధికారులు జైల్‌లో ఉన్న మిల్లర్లను ఎందుకు కస్టడీలోకి తీసుకోవల్సి వచ్చిందో.. అన్న అంశంపై కరీంనగర్ పాత జిల్లా పరిధిలో రైస్ మిల్లర్లు ఒక్కసారిగా తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. లెక్కల్లో తేడాలు వచ్చాయా..? ఈ ప్రాంతంలో గీ మూడు మిల్లుల యజమాన్యాలు తప్పిదాలకు పాల్పడ్డారా..? ఇంక ఇలాంటి సహాస కార్యక్రమాలు చేసిన మిల్లర్లు ఉన్నారా..? ఇంక జిల్లాలో ఏం జరగబోతుందోనన్న అంశంపై జమ్మికుంట, హుజూరాబాద్ ప్రాంతాలతో పాటు కరీంనగర్, సుల్తానాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల ప్రాంతాలలో సిఎంఆర్ కింద ధాన్యం తీసుకున్న మిల్లుల యజమానులు ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో.. వేచి చూడాల్సిందే.. ?



బోధనలో ఏఐతో కొత్త ఆవిష్కరణలు

ఉపాధ్యాయుల మేధస్సుకు సాంకేతికత తోడైతే మెరుగైన విద్య


రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ సి. పార్థసారథి

ప్రభాతవార్త, కరీంనగర్, ప్రతినిధి : మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషిస్తుందని విశ్రాంత ఐఏఎస్ అధికారి, రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ సి. పార్థసారథి అన్నారు. ఉపాధ్యాయుల మేధస్సుకు ఏఐ తోడైతే బోధన మరింత ప్రభావవంతంగా మారుతుందని పేర్కొన్నారు.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ బెటర్ లెర్నింగ్ అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని 98 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 330 మంది గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ ఏఐని సమర్థవంతంగా వినియోగించుకుంటే విద్యార్థులకు సులభంగా, ఆసక్తికరంగా పాఠ్యాంశాలను బోధించవచ్చన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ బోధనా పద్ధతుల్లోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏఐని ఉపాధ్యాయులకు సహాయక సాధనంగా ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలపై అవగాహన కల్పించాలంటే ఉపాధ్యాయులు ఏఐపై పూర్తి స్థాయి పరిజ్ఞానం కలిగి ఉండాలని చెప్పారు. మంచి బోధనా పద్ధతులను నేర్చుకుని, వాటిని ఏఐతో అనుసంధానించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యను అందించవచ్చన్నారు. ఈ సందర్భంగా ఏఐ వినియోగంపై ఉపాధ్యాయులకు ఆయన స్వయంగా అవగాహన కల్పించారు. కరీంనగర్ జిల్లాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పార్థసారథి గుర్తు చేసుకున్నారు. గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో జిల్లా అభివృద్ధితో పాటు విద్యారంగ అభివృద్ధికి తన వంతు కృషి చేశానన్నారు.విద్యార్థులకు చిన్ననాటి నుంచే ఏఐ పరిచయంకలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా తమ బోధనా పద్ధతులను మార్చుకోవాలని సూచించారు. రోజువారీ విధులను ఏఐ ద్వారా సులభతరం చేసుకునే మార్గాలను అన్వేషించాల న్నారు. ప్రభుత్వం ఏఐకి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులకు చిన్ననాటి నుంచే ఈ సాంకేతికతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఏఐపై శిక్షణ పొందిన టీచర్లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పై విస్తృతంగా అవగాహన పెంపొందించాలన్నారు. పదవ తరగతి ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై పరిజ్ఞానం మరింతగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. వర్క్ షాప్ నిర్వాహనకు కృషి చేసిన పార్థసారథి గారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఇన్‌చార్జి తిరుపతిరావు, ఎస్సీ ఈఆర్టీ డైరెక్టర్ రమేష్, ఆర్డీవో షర్మిల, ఇంచార్జ్ డీఈఓ తిరుపతిరావు, ఎస్సీ ఈఆర్టీ రిసోర్స్ పర్సన్ లక్ష్మీనాథం, విద్యాశాఖ కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, నంది శ్రీనివాస్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కేరళ అసెంబ్లీలో
జాతీయ స్థాయి పీఏసీ సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త : కేరళ అసెంబ్లీలో జాతీయ స్థాయి పీఏసీ సమావేశాలలో తెలంగాణ సీనియర్ ఎమ్మెల్సీ టి భాను ప్రసాద్ రా వు తెలంగాణ రాష్ట్రం తరఫున హాజరైన ప్రజాప్రతినిధులు, శాసనసభ అధికారులు తిరువనంతపురం: కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలోని కేరళ శాసనసభ భవనంలో పార్లమెంట్, వివిధ రాష్ట్రాల శాసనసభల పబ్లిక్ అకౌంట్స్ కమిటీల చైర్మన్ల అఖిల భారత సమావేశాలు ప్రారంభమ య్యాయి. ఈ జాతీయ స్థాయి సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం తరఫున పలువురు ప్రజాప్రతినిధులు, శాసనసభ అధికారులు హాజరయ్యారు. తెలంగాణ శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో పాటు తెలంగాణ ఎమ్మెల్సీ టీ. భాను ప్రసాద్ రావు, తెలంగాణ శాసనమండలి కార్యదర్శి వి. నరసింహాచార్యులు, తెలంగాణ శాసనసభ కార్యదర్శి రెండ్ల తిరుపతి ఈ సమావేశాల్లో పాల్గొన్నారు. పార్లమెంటరీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ కె.సి. వేణుగోపాల్ సహా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల శాసనసభలకు చెందిన ముఖ్య ప్రజాప్రతినిధులు, కమిటీల చైర్మన్లు ఈ సదస్సుకు హాజరయ్యారు. ప్రభుత్వ నిధుల వినియోగంలో ఆర్థిక జవాబుదారీతనం, ప్రభుత్వ ఖర్చులపై సమర్థవంతమైన ఆడిట్ విధానాలు, ప్రజాధనం సక్రమ వినియోగంపై శాసనసభల పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. దేశవ్యాప్తంగా ప్రజాధన వినియోగంలో పారదర్శకతను పెంపొందించడంతో పాటు ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలపై శాసనసభల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడం ఈ జాతీయ సమావేశాల ప్రధాన ఉద్దేశం.





అర్హులైన పేదింటి ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్ ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారము కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలు తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల హామీ ఇచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ వారి సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గానికి సుమారు 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి 2.50 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామానికి చెందిన మండల దేవయ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, మెదడు సంబంధిత సమస్యకు చికిత్స పొందడానికి ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని స్థానిక నాయ కులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే,ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 2,50,000 రూపాయల ఎల్.ఓ.సి మంజూరు చేయిం చారు. బుధవారం జగిత్యాల లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుడు మండల దేవయ్య కుటుంబ సభ్యులకు ఈ ఎల్.ఓ.సి పత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అంద జేశారు. కష్టకాలంలో తమ ను ఆదుకుని ఆర్థిక భరోసా కల్పించిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



తల్లిదండ్రులను విస్మరించిన
కుమారుడి గిఫ్ట్ డీడ్ రద్దు

మల్యాల ప్రభాతవార్త;

తల్లిదండ్రులను సంరక్షణ ను విస్మరించినందుకు గాను కుమారుడికి గిఫ్ట్ రూపంలో అందజేసిన భూమిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రద్దు చేసినట్లు బుధవారం మల్యాల మండలం తహ సిల్దార్ శ్రీనివాస్ తెలిపారు, మల్యాల మండల కేంద్రానికి చెందిన గుమ్లా పురి మల్లేశం అనే వ్యక్తి తన కొడుకు నరేష్ పేరిట తన భూమిని 2016 లో గిఫ్ట్ డిడ్ చేయగా, వృద్ధ తల్లిదండ్రులు సంరక్షణ చట్టం ప్రకారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు, గిఫ్ట్ డీడ్ గా భూమిని పొందిన నరేష్ కు చెందిన సర్వేనెంబర్ 159/2, మరియు160 విస్తీర్ణం0,37,0,15 మొత్తం 1,12 భూమిని మల్యాల సబ్ రిజిస్ట్రేషన్ లో చేసిన గిఫ్ట్ డిడ్ ను రద్దు చేసినట్లు మల్యాల తహసిల్దారు ఒక ప్రకటన లో తెలిపారు,

పెండింగ్ సీఎంఆర్ బియ్యం సరఫరా చేయాలి

నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

రబీ 202425 సీజన్‌కు సంబంధించి 2,564 ఎ సి కే ల సీఎంఆర్ డెలివరీ పెండింగ్

నవంబర్ 29, 2026లోగా పెండింగ్ బియ్యం సరఫరా

పూర్తి చేసేందుకు మిల్లుల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

30 ఏసికే ల కంటే తక్కువ పెండింగ్ ఉన్న 20 మిల్లులు రోజుకు కనీసం ఒక ఏసికే సరఫరా చేయాలి

30 ఏసికే పైగా పెండింగ్ ఉన్న మిల్లులు రోజుకు 2 నుంచి 3 ఏసికే ల చొప్పున సరఫరా చేయాలి

పెండింగ్ బియ్యం సరఫరాలో సమస్యలుంటే అధికారుల సహకారం తీసుకోవాలి..

నవంబర్ 30 నాటికి సరఫరా చేయని మిల్లులను డిఫాల్ట్ మిల్లులుగా పరిగణిస్తాం.

బియ్యం డెలివరీపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సమీక్ష





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రబీ 202425 సీజన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) బియ్యం సరఫరాను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్రస్థాయి విజిలెన్స్ అధికారితో కలిసి సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మిల్లుల వారీగా పెండింగ్‌లో ఉన్న అక్‌ల వివరాలు, బియ్యం సరఫరా పురోగతి, గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు.జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, రబీ 202425 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ఇంకా 2,564 ఏసికే ల సీఎంఆర్ డెలివరీ పెండింగ్‌లో ఉందని తెలిపారు. పెండింగ్ బియ్యం సరఫరాకు ప్రభుత్వం నవంబర్ 29, 2026 వరకు గడువు పొడిగించిందని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న 24 రోజుల వ్యవధిలో పెండింగ్ బియ్యం సరఫరా పూర్తి చేసేలా ప్రతి మిల్లు తమకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.

మిల్లుల వారీగా రోజువారీ లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

30 ఏసికే ల కంటే తక్కువ పెండింగ్ ఉన్న 20 మిల్లుల్లో పెద్దగా సమస్యలు లేవని, ఆయా మిల్లులు రోజుకు కనీసం ఒక ఏసికే చొప్పున బియ్యం సరఫరా చేసినా పెండింగ్ లక్ష్యాలను పూర్తి చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆయా మిల్లులు ఎలాంటి జాప్యం చేయకుండా రోజువారీ సరఫరా చేపట్టి పెండింగ్‌ను పూర్తిగా క్లియర్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా 30 ఏసికే లకు పైగా పెండింగ్ ఉన్న మిల్లులు రోజుకు కనీసం 2 నుంచి 3 ఏసికే చొప్పున బియ్యం సరఫరా చేసేందుకు ప్రయత్నించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఆ స్థాయిలో సరఫరా చేయడం కొంత కష్టంగా ఉన్నప్పటికీ, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ సరఫరా వేగాన్ని పెంచాలని స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిల పరిష్కారానికి సహకారం దిచ్‌పల్లి పరిధిలోని 12 మిల్లులతో పాటు ఇతర మిల్లులకు పెండింగ్ బియ్యం సరఫరా, సంబంధిత బకాయిల క్లియరెన్స్‌లో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. మిల్లుల సమస్యలను పరిశీలించి, పెండింగ్ బకాయిల పరిష్కారానికి అవసరమైన సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రతి రైస్ మిల్లర్ సీఎంఆర్ బియ్యం సరఫరాను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని, గడువులోగా పెండింగ్ మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

గడువు తర్వాత డిఫాల్ట్ మిల్లులుగా పరిగణన

నిర్దేశించిన గడువును ప్రతి మిల్లర్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నవంబర్ 29, 2026లోగా పెండింగ్ సీఎంఆర్ బియ్యం సరఫరా పూర్తి చేయాలని, నవంబర్ 30 నాటికి కూడా బియ్యం సరఫరా చేయని మిల్లులను డిఫాల్ట్ మిల్లులుగా పరిగణిస్తామని హెచ్చరించారు. గడువు పొడిగించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని మిల్లర్లు తమ పెండింగ్ బియ్యం సరఫరా లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, డిఎస్పీ జితేందర్ రెడ్డి, డిఏం సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్, రాష్ట్రస్థాయి విజిలెన్స్ అధికారి, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

టిఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా టీఎన్జీవో జిల్లా శాఖ కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ఉద్యోగుల ప్రధాన సమస్యలైన పిఆర్సి 2023 వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సమర్థవంతంగా అమలు చేయుట, పెండింగ్ బిల్లులు ప్రతి నెల విధిగా రెండు వేల కోట్లు విడుదల, ప్రభుత్వం హామీ ఇచ్చి ఇంకా అమలు కాని మిగిలిన డిమాండ్లను వెంటనే పరిష్కరించుట మరియు వివిధ శాఖలలో పెండింగ్లో ఉన్న ప్రమోషన్లు వంటి వివిధ అంశాలపై చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగుల సమస్యలన్నీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని గార్ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సంఘం ముందుకెళుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2023 పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించుటకు, పెండింగ్ బిల్లుల విడుదల కొరకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ టిఎన్జీఓ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల సారథ్యంలో ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎండి.మహమూద్, కోశాధికారి సాహెద్ బాబు, ఉపాధ్యక్షులు రవిచంద్ర, రవీందర్, సంయుక్త కార్యదర్శులు రవి కుమార్, రాములు, రాజేశం, సుగుణాకర్, పి.హరి ప్రసాద్, శ్రీనివాస్, మమత, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి, మెట్పల్లి యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్, మోహన్, మాల్యాల యూనిట్ అధ్యక్షులు ఉమాపతి, కోరుట్ల యూనిట్ అధ్యక్షులు కుమారస్వామి, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు హకీమ్, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

స్వాతంత్ర్య సమరయోధుడు శ్యాం ప్రసాదరావు కన్నుమూత

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వేముగంటి శ్యాం ప్రసాదరావు (86) కన్నుమూశారు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి వార్తతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

పోరాటాల నుంచి ప్రజా సేవ వరకు....

పర్వేద గ్రామానికి చెందిన శ్యాంప్రసాదరావు చిన్నతనం నుంచే నిజాం వ్యతిరేక పోరాటాలు, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా జీవితాంతం క్రమశిక్షణ, విలువలతో కూడిన జీవనాన్ని సాగించారు. ఆయనకు కుమారుడు వి. మధుకర్ రావు, కుమార్తె రమణి ఉన్నారు. రమణి భర్త, హుజురాబాద్‌లోని ప్రముఖ న్యాయవాది దివంగత ఎల్.వి. రమణారావు కాగా, వారి కుమారుడైన ఎల్.వి. అర్జున్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రజాసేవలో కొనసాగుతున్నారు.

ప్రముఖుల సంతాపం, పరామర్శ....

శ్యాంప్రసాదరావు భౌతికకాయానికి పలువురు నేతలు నివాళులర్పించారు. మనుమడు, తెలంగాణ రాష్ట్ర యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.వి. అర్జున్‌కు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఫోన్ ద్వారా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తమ అండదండలు ఉంటామని హామీ ఇచ్చారు. సంతాపం వ్యక్తం చేసిన ప్రముఖులలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంతారావు సరోజినీ దేవి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, తెలంగాణ రాష్ట్ర మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ వి. నవీన్ చంద్, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, కౌన్సిలర్లు కొండ ప్రశాంతి మురళి మంచికట్ల తదితరులు ఉన్నారు. శ్యాంప్రసాదరావు మరణం పర్వేద గ్రామానికి, హుజురాబాద్ నియోజకవర్గానికి తీరని లోటని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని ప్రముఖులు కొనియాడారు.

రీ సర్వే పనులను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



మేడిపల్లి, ప్రభాతవార్త : మండలంలోని వల్లంపల్లి, తొంబారావుపేట్ గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్ర సాద్ బుధవారం క్షేతస్థాయిలో పరిశీ లించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న రీ సర్వే పనుల పురోగతిని, సర్వే నిర్వహిస్తున్న విధానా న్ని, భూ రికార్డుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకు న్నారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే ప్రక్రియను చేపట్టాలని, భూముల హద్దులు, విస్తీర్ణం తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను క్షేతస్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రీ సర్వే ద్వారా భూ రికార్డుల్లో ఖచ్చితత్వం ఉండేలా చూడాలని, నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, మేడిపల్లి మండల తహసీల్దార్, సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

అత్తింటి వేధింపులు తాళలేక భర్త ఇంటి ముందే అనారోగ్యంతో బాధితురాలి బైఠాయింపు

న్యాయం కోసం పోరాటం

ఇంటికి తాళం వేసి పరారైన అత్తమామలు

కోరుట్ల, ప్రభాతవార్త : అత్తింటి వేధింపులు తాళలేక, తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఓ వివాహిత న్యాయం చేయాలంటూ భర్త ఇంటి ముందే బైఠాయించిన ఘటన కోరుట్ల పట్టణంలో జరిగింది. పట్టణంలోని మోరువాడలో భర్త గట్ల రాజేశ్ ఇంటి ఎదుట బాధితురాలు దీకొండ రచన, ఆమె కుటుంబ సభ్యులు, మహిళా సంఘాల నేతలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం జగిత్యాలకు చెందిన రచనకు, కోరుట్లకు చెందిన గట్ల రాజేశ్‌తో నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లయిన కొద్దిరోజుల నుంచే అత్తమామల వేధింపులు తీవ్ర మయ్యాయి. వారి మానసిక క్షోభను భరించలేక గతంలోనే రచన ఆత్మహత్యా యత్నం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం రచన తీవ్ర అనారోగ్య సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా, ఆమెను కనీసం ఇంట్లోకి కూడా రానివ్వకుండా అత్తమామలు అడ్డు కుంటున్నారు. విదేశాల్లో ఉంటున్న భర్త రాజేశ్ తీవ్ర అనారోగ్యంతో ఉన్న భార్యను ఆదుకోవాల్సింది పోయి, తాను మరో పెళ్లి చేసుకుంటానని



నిర్లక్ష్యంగా తెగేసి చెబుతున్నాడని రచన కన్నీటిపర్యంతమైంది. బాధితురాలి కుటుంబ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు న్యాయం కోసం వస్తున్నారన్న సమాచారంతో అత్తమామలు ఇంటికి తాళం వేసి పరారయ్యారు. దీంతో చేసేదేమీ లేక తాళం వేసిన ఇంటి ముందే బాధితురాలు బైఠాయించింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రచనను అత్తింటికి చేర్చుకుని, సంసార బాధ్యతలను స్వీకరించి న్యాయం చేసేవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని తేల్చిచెప్పారు. పోలీసులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బాధితురాలికి న్యాయం చేసి, వేధింపులకు గురిచేస్తున్న భర్త, అత్తమామలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి.

కోరుట్లలో సంస్కృత పాఠశాలను పునరుద్ధరించాలి

న్యాయవాద పరిషత్ డిమాండ్



కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో 1954 నుండి 1984 వరకు నిర్వహించబడిన సంస్కృత పాఠశాలను తిరిగి ప్రారంభించాలని అఖిల భారతీయ న్యాయవాద పరిషత్ కోరుట్ల శాఖ డిమాండ్ చేసింది. గతంలో హాస్టల్ వసతితో కొనసాగిన ఈ పాఠశాలను అనంతరం వేములవాడ సంస్కృత పాఠశాలలో విలీనం చేయడం వల్ల కోరుట్ల ప్రాంత విద్యార్థులకు సంస్కృత విద్య అందుబాటులో లేకుండా పోయిందని పరిషత్ ప్రతినిధులు పేర్కొన్నారు.ప్రాచీన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జ్ఞాన సంపదకు ప్రతీక అయిన సంస్కృత భాష పరిరక్షణకు పాఠశాల పునరుద్ధరణ ఎంతో అవసరమని తెలిపారు. ఈ మేరకు రెవెన్యూ డివిజనల్ అధికారి వినతిపత్రం సమర్పించి, సంస్కృత పాఠశాలతో పాటు హాస్టల్ వసతిని కూడా తిరిగి ఏర్పాటు చేయాలని కోరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గం పాల్గొన్నారు.

శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ రోడ్లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ యం. రాజ మొగిలి చేయించారు. ఆలయ చైర్మన్ గా పెంట అశోక్, ధర్మకర్తలుగా గుంటక మహేష్, తోడేటి మహేష్, కండ్లే విజయలక్ష్మి, గాండ్లోజీ రాజయ్య లు ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానము నకు ధర్మకర్తల మండలి ఛైర్మన్ గా, ధర్మకర్తలుగా నియమించిన జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి దేవస్తానం మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంతగంగాధర్, కార్యనిర్వహణాధికారి యం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పి. నర్సయ్య, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్యఅనిల్, అర్చకులు ఉద్దంటి శ్రీకాంత్, శ్యాంసుందర్, శ్రీధర్, మాచపురం వెంకటేశ్వర్ రావు, తాండ్రియాల రాజేశ్వర్ రావు, జోగిన్ పెల్లి మహిపాల్ రెడ్డి, పెంట శేఖర్, నల్ల విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



వెంకట్రావుపేటలో దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని వెంకట్రావుపేట్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో బుధవారం దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి క్రీడా



పోటీలు నిర్వహించారు. మండలంలోని పలువురు దివ్యాంగ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ మరుకుగా పాల్గొని అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఉత్సాహం పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభకు తగిన అవకాశాలు కల్పించాలని సూచించారు. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, భీమారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమయ్య, ప్రత్యేక ఉపాధ్యాయులు శేఖర్, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆలయ కూల్చివేతపై బంజారా సంఘాల ఆగ్రహం

భీమారం, ప్రభాతవార్త: భీమారం మండలంలోని రాజలింగంపేట గిరిజన తండాలో జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ పిల్లర్లను జేసీబీతో కూల్చి వేయడంపై గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం



తెలుసుకున్న జిల్లా బంజారా సంఘం నాయకులు తండాను సందర్శించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ఘటనపై మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డిని ఫోన్‌లో సంప్రదించగా ఆలయ కూల్చివేతపై ఫిర్యాదు అందిన మాట వాస్తవమేనని తెలిపారు. అయితే ఆలయ నిర్మాణానికి గ్రామ పంచాయతీ లేదా సంబంధిత శాఖల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, నిర్మాణానికి అనుమతి ఉన్నట్లు ఆధారాలు సమర్పిస్తే విచారణ జరిపి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. రెవెన్యూ శాఖ నివేదిక వచ్చిన తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం జిల్లా నాయకులతో పాటు తండా ప్రజలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల మండలనికి చెందిన 41 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోటాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేష్, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డా. సంజయ్ కు కృతజ్ఞతలు తెలిపిన కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సునీత



కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సునీత ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయించే విషయంలో జిల్లా కలెక్టర్తో మాట్లాడి చొరవ చూపిన ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల డా. సునీత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన సమస్యను అర్థం చేసుకుని, సానుకూలంగా స్పందించి, సస్పెన్షన్ ఎత్తివేతకు కృషి చేసిన ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

రాజారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలం లోని వల్లంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి తండ్రి ఏనుగు రాజారెడ్డి మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు. రాజారెడ్డి మరణవార్త తెలుసుకున్న ఆది శ్రీనివాస్ బుధవారం వారి నివాసానికి చేరుకుని రాజారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు.



కేంద్ర మంత్రి.. బండి అన్న.. బహుగా ఔదార్యం చాటారు..

10,959 మంది విద్యార్థులకు 13లక్షల 69వేల 875 రూపాయలు.. ఎస్.ఎస్.సి. విద్యార్థులకు ఫీజులు చెల్లించడం పట్ల సర్వత్ర హర్షం..



జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: రాజకీయాలలో.. ఏ పార్టీలోనైన కింది స్థాయి కార్యకర్త నుండి అష్టకష్టాలు పడి దృడ సంకల్పంతో ఆ పార్టీలోనే ఎంత ఎదిగిన.. బంగారంలో రాయిలాగా ఒదిగి ఉండి, చిత్తశుద్దితో పనిచేసి నాయకులుగా అందనంత స్థాయికి ఎదిగిన నేతలకు.. పేదరికం, మధ్యతరగతి, ఆపై స్థాయి అన్ని వర్గాల ప్రజల కష్టసుఖాలను మానవీయ కోణంలో గుర్తించగల్గుతారు. అలాంటి మానవతవాది సర్కార్ స్కూల్స్ అంటేనే పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉంటారు. వారికి తన వంతుగా చేయుతనివ్వాలన్న దృడ సంకల్పంతో గత రెండు సంవత్సరాలుగా కరీంనగర్ బిజెపి పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అయిన బండి సంజయ్ కుమార్ తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విధ్యనభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థులకు, వేల సంఖ్యలో సైకిళ్లు, లక్షల్లో 10వ తరగతి పరీక్ష ఫీజులు చెల్లింపులతో పార్లమెంట్ పరిధిలో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, హన్మకొండ జిల్లాల పరిధిలోని మండలాలు, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోకి వస్తున్న జిల్లా పరిషత్ పాఠశాలల్లో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి బండి సంజయ్ కుమార్ 2025-26 విద్యాసంవత్సరంలో గత సంవత్సరం తానే వేలాది మంది విద్యార్థులకు 10వ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించారు. అదే విధంగా 2026-27 విద్య సంవత్సరానికి గాను రేపు మార్చిలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు తెలంగాణ విద్యాశాఖ సెకండరీ బోర్డు అధికారులు జారీ చేసిన ఉత్తర్వులలో ఎలాంటి అపరాద రుసుం లేకుండా ఆక్టోబర్ 30వ తేది నుండి నవంబర్ 16వ తేది వరకు ఒక్కొక్క విద్యార్థికి 125 రూపాయల చొప్పున పరీక్ష ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. అలాంటిది గతంలో మాధిరిగానే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 10,959 మంది విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి 125 రూపాయల చొప్పున 13లక్షల 69వేల 875 రూపాయలను ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులకు డిడిల రూపేన రెండు రోజుల్లో చెల్లించనున్నట్లు మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించడంతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని విద్యార్థుల్లో వారి తల్లిదండ్రుల్లో, మేధావి వర్గాల్లో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. రేపు మార్చిలో 10వ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులు కరీంనగర్ జిల్లా పరిధిలో 4,356మంది, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిదిలో 3,920మంది, జగిత్యాల జిల్లా పరిధిలో 1,087 మంది, సిద్దిసేట పరిధిలో 1133మంది, హన్మకొండ పరిధిలో 463మంది విద్యార్థినీ, విద్యార్థుల పరీక్ష ఫీజులు ఆయా జిల్లా విద్యాశాఖ అధికారులకు రెండు రోజుల్లో చెల్లించనున్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కింది స్థాయి నుండి అంచలంచెలుగా రాజకీయాలలో అంత ఎత్తుకు ఎదిగిన కింది స్థాయి సర్కార్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను వారి ఆర్థిక కష్టాలను దృష్టిలో పెట్టుకుని మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రతియేట విద్యార్థుల పట్ల బండి అన్న.. ఇంత బహుగా ఔదార్యం చాటడం సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా మిగతా పార్లమెంట్ స్థానాల పరిధిలో సర్కార్ విద్యనభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థుల పట్ల ఆయా రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులు, మంత్రులు విద్యార్థులను ఫీజులు చెల్లించి ఆదుకోవాలని మేధావి వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజుల భారం నాదే.

ఈ ఏడాది సైతం టెన్త్ విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లిస్తా.

10 వేల మంది విద్యార్థులకు పైగా లబ్ది

ఇప్పటికే టెన్త్ విద్యార్థులకు ఉచితంగా బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి.

సర్కారీ స్కూళ్లలో టాయిలెట్స్,

అదనపు గదుల నిర్మాణాన్ని చేపట్టిన బండి సంజయ్..

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కేంద్ర మంత్రి లక్ష్యం

ప్రభాతవార్త, కరీంనగర్, ప్రతినిధి : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులందరికీ ఈ ఏడాది సైతం ఎగ్జామ్ ఫీజు చెల్లించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు. తెలంగాణ ప్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(తపస్) కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అన్నపునేని తిరుపతిరావు, జారతి నర్సయ్య 5 రోజుల క్రితం కేంద్ర మంత్రిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ వాటిని బలోపేతం చేయడం కోసం బండి సంజయ్ తీసుకుంటున్న చర్యలు అమోఘమని వారు కొనియాడారు. అందులో భాగంగా సీఎస్సార్ నిధులతోపాటు ఇతర సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం, టాయిలెట్ల నిర్మాణం చేపట్టడమే కాకుండా టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. గతేడాది టెన్త్ చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లించి ఆదుకున్న విషయాన్ని సైతం ప్రస్తావించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులంతా అత్యంత పేదవారు కావడం, పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఈ ఏడాది సైతం అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని బండి సంజయ్ దృష్టికి తీసుకొచ్చారు. సానకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సర్కారీ స్కూళ్లలో టెన్త్ చదువుకునే విద్యార్థులందరి ఫీజును తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత జిల్లాల డీఈఓలకు సమాచారం అందించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 10 వేల 959 మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లలో పదో తరగతి చదువుకుంటున్నారు. వీరిలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 3,920, కరీంనగర్ జిల్లాలో 4,356, జగిత్యాల జిల్లాలో 1087, సిద్దిపేట జిల్లాలో 1133, హన్మకొండ 463 మంది విద్యార్థులు ఉన్నారు. బండి సంజయ్ తీసుకున్న నిర్ణయంతో వీరందరికీ ఎంతో మేలు జరగనుంది. ఆయా విద్యార్థుల ఎగ్జామ్ ఫీజు మొత్తం ఎంత అవుతుంది? అనే వివరాలను సంబంధిత జిల్లాల డీఈఓలనుండి సేకరించి రెండు, మూడు రోజుల్లో ఆ మెత్తాన్ని చెక్ రూపంలో చెల్లించనున్నారు.

పేదల సంక్షేమానికి నిరంతర ప్రాధాన్యం.. మంత్రి అడ్లూరి..

ధర్మపురి, ప్రభాతవార్త:.. అర్హులైన పేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అందించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు రూ.45 లక్షల విలువైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ధర్మపురి నియోజకవర్గంలో ఇప్పటివరకు 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.175 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. సంక్షేమ పథకాలు నిలిచిపోతాయంటూ ప్రతిఓ క్షాలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి , తహసిల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ శాఖ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్ సంగి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



పేద విద్యార్థుల సంక్షేమమే ప్రాధాన్యం..

సౌకర్యాల కల్పనకు కృషిమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కస్తూర్బా విద్యాలయానికి రూ.2 లక్షల చపాతీ యంత్రం

ముత్తారం, ప్రభాతవార్త: పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఆయన సారథ్యం, మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ స్టేట్ అడిషనల్ డైరెక్టర్ బర్ల రాజు ప్రత్యేక చొరవతో ముత్తారం కస్తూర్బా బాలికల విద్యాలయానికి రూ.2 లక్షల విలువైన చపాతీ తయారీ యంత్రాన్ని అందించనున్నారు. ఈ యంత్రం గంటకు సుమారు 500 చపాతీలను తయారు చేయగల సామర్థం కలిగి ఉందని తెలిపారు. దీంతో విద్యాలయంలోని విద్యార్థినులకు ఆహార తయారీలో మరింత సౌకర్యం కలగనుందని, విద్యార్థినుల అవసరాలను గుర్తించి మెరుగైన వసతులు కల్పించేందుకు రాజు చేసిన కృషిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. పేద విద్యార్థుల సంక్షేమం, విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడవి శ్రీరాంపూర్ ఉప సర్పంచ్ అనవేన హరితతిరుపతి పాల్గొన్నారు.



విద్యార్థులకు ఉన్నత విద్యా సౌకర్యం కల్పిస్తాం : మంత్రి అడ్లూరి..

ధర్మపురి, ప్రభాతవార్త:..

ధర్మపురి విద్యార్థులకు స్థానికంగానే నాణ్యమైన ఉన్నత విద్యా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూ రు చేయించినట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండలానికి నూతనంగా మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని స్థలాన్ని మంత్రి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కళాశాల ఏర్పాటుతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య మరింత చేరువ కానుందని తెలిపారు. భవన నిర్మాణానికి అవసరమైన తదుపరి చర్యలను త్వరితగతిన చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి, తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తాం.....

ఆరవ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా.. కౌన్సిలర్ భూకం సాయికిరణ్ యాదవ్



సుల్తానాబాద్, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు గడవగడపకు చేరవేస్తామని ఆరవ వార్డు కౌన్సిలర్ భూకం సాయికిరణ్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సహకారం, ఆదేశాలతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీతోపాటు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు వీలుంటుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్ విజయరమణారావు పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ఆయన సహకారంతో ఆరవ వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించి, వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజల సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సమస్యలు లేని వార్డుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జీపీఓ మహేందర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ సరోజన, కాంగ్రెస్ నాయకులు న్యాతరి దేవేందర్‌కుమార్, ఆరేపల్లి రత్నం, వార్డు మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

ఎల్‌నినో పరిస్థితుల్లో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఖరీఫ్ సీజన్‌లో తక్కువ వర్షపాతం, భూగర్భ జలాల తగ్గుదల, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ సూచించారు. ఇబ్రహీంపట్నం మండలకేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కంది, పెసర, మినుము, శనగ, జొన్న, మొక్కజొన్న, నువ్వులు, కుసుమ వంటి పంటలతో పాటు తక్కువ పంటకాలం కలిగిన కూరగాయలు, ఆకుకూరలు సాగు చేయాలని రైతులకు సూచించారు. ఆరుతడి పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని, పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చని వివరించారు. ఇరిగేషన్ ఏఈ చేతన్ మాట్లాడుతూ చెరువుల్లో ప్రస్తుతం ఉన్న నీటి మట్టాల వివరాలను వెల్లడించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాల రీఛార్జ్‌కు ప్రాధాన్యత ఇస్తూ చెరువుల నుంచి సాగునీటిని విడుదల చేయడం లేదని తెలిపారు. తహసీల్దార్ వరప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడంతో పాటు ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీ చేసే మార్గదర్శకాలను రైతులు పాటించాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించిన సందేహాలు, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈలు చేతన్, కవిత, సర్పంచ్ బద్దం గోపి, ఏఈఓ వినోద్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా

కల్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

. మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసాగా ఉన్న కల్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశమందిరంలో మండల,పట్టణ లబ్ధిదారులకు రూ. 82,09,512/ల విలువగల 82 కళ్యాణ లక్ష్మి /షాదీ ముబారాక్ చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో కలిసి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అండగా ఉంటూ పథకాల మంజూరుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు చేపూరి సుమలత జీవన్ రెడ్డి,పుల్ల సాయగౌడ్,బిఆర్ఎస్ నాయకులు బండ రాజేందర్,నునుగొండ నరేష్,దీకొండ విష్ణు,ఎండి జావిద్,ఎనగందుల శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

వసతి గృహం మురికి నీరు ప్రధాన రహదారిపైకి..

సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేకు సర్పంచ్ వినతి.

మానకొండూర్, ప్రభాతవార్త



: మానకొండూరు మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, వసతి గృహం మురికి నీరు ప్రధాన రహదారిపై ప్రవహిస్తుందని దీంతో ప్రయాణికులకు దుర్వాసన వెదజల్లుతుందని సమస్య పరిష్కరించాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు శ్రీనివాస్ నగర్ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ విన్నవించారు. బుధవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ జగ్గయ్యపల్లి గ్రామంలో పర్యటన ముగించుకొని మానకొండూరు వైపుగా వెళ్తుండగా శ్రీనివాస్ నగర్ గ్రామ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ గ్రామపంచాయతీ సమీపం కస్తూర్బా గాంధీ పాఠశాల వసతిగృహం మురికి నీరు జాతీయ రహదారి పై ప్రవహిస్తున్న మురికి నీటిని ఎమ్మెల్యేకు చూపించడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం తమ వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల మహేందర్, వార్డు సభ్యులు అనలేని రాజు, గ్రామస్తులు ఉన్నారు.

ముస్లింల విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ఎంఐఎం కృషి.

. మానకొండూరు ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ..

హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్..

మానకొండూర్, ప్రభాతవార్త



: తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందని హైదరాబాద్, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. బుధవారం మానకొండూర్ ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ 2026 గైడ్స్ ను, ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. 8,9, 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్ అందజేశారు. సిరిసిల్ల, గంభీరావుపేట, వేములవాడ ఎంఐఎం పార్టీ ప్రతినిధులకు, ఆయా ప్రాంతాల్లో విద్యార్థులకు గైడ్స్ అందజేశారు. ఈసందర్భంగా నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో పదవ తరగతివార్షిక పరీక్ష కీలకమని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అవ్వడానికి సాలారే మిల్లత్ గైడ్ దోహదపడుతుందని అన్నారు. మాజీ ఎంపీ దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ భవిష్యత్ తరాలకు ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో గత 26 సంవత్సరాల క్రితం ఆల్ ఇన్ వన్ గైడ్లను ఎంఐఎం తరఫున ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందజేస్తున్నట్లు, సాలారే మిల్లత్ తర్వాత, తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉర్దూను బ్రతికించడం కోసం ఉర్దూ మీడియం పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచడం కోసం, ముస్లింల విద్య అభివృద్ధి కోసం అమోఘమైనటువంటి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లాలో కలిసికట్టుగా అనేకమైనటువంటి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం దారుస్సలాం ఏర్పాటు చేసి, ప్రజా సమస్యల ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి దారి చూపడం అభినందనీయమన్నారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ చేస్తున్న ప్రజా సేవలను స్ఫూర్తిగా తీసుకొవాలన్నారు. అనంతరం ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీల సారథ్యంలో.. హైదరాబాద్ నగరవ్యాప్తంగా పేద ముస్లిం పిల్లలకు బాసటగా నిలవాలనే సంకల్పంతో కార్పొరేట్ స్థాయిలో 20పాఠశాలలను స్థాపించి, 20వేల మంది విద్యార్థులకు ప్రతి ఏటా విద్యను ఉచితంగా అందిస్తున్నటువంటి ఘనత వీరికి దక్కుతుందన్నారు. ముస్లిం యువత, చెడు వ్యసనాలను మాని, ఉన్నతమైనటువంటి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి రాజకీయాల్లో రాణించాలని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. సాలారే మిల్లత్ గైడ్స్ ను దివంగత సుల్తాన్ సలావుద్దీన్ నాడు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఈవిద్యా ప్రణాళికను తయారు చేశారని ఆయన గొప్ప సంకల్పంతో నేడు ముస్లింలు క్రీడల్లో, ఉన్నత విద్యలో, సివిల్స్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, గ్రూప్1 వంటి ఉద్యోగాల్లో, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా , రాజకీయాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ, అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్, అబ్దుల్ గఫ్ఫార్, మెరాజోద్దీన్, అబ్దుల్లా ఖాన్, ఫసియుద్దీన్ ఖాలీద్, షాకిర్ నహ్రి, సిరిసిల్ల నాయకులు పర్వేజ్, ముస్తఫా, ఇర్ఫాన్ ఖాన్, మానకొండూర్ మస్జిద్ మాజీ అధ్యక్షుడు సిరాజుద్దీన్ పాషా, ఖమరొద్దీన్ షబ్బీర్, ఎజాజ్ ఖురేషీ, సయ్యద్ మంజూరు ఆలీ, మొహిసిన్, మోకి ద్, పాషా, హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని అధికారులు సూచించారు. ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో మరియు అమ్మక్కపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే ముందు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్, గ్రామ సర్పంచులు బద్దం గోపి, భాస్కర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ జిల్లాల పవన్, సహకార అడాప్షన్ అధికారి ఎండీ నిజాముద్దీన్, మార్కెట్ కార్యదర్శి సురేందర్, సింగిల్ విండో సీఈవో మంత్రి సతీష్ కుమార్, ఏఈఓ వినోద్, సింగిల్ విండో డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాలికల భద్రత, సాధికారతపై అవగాహన సదస్సు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదిగి, తమ హక్కులపై అవగాహన కలిగి లక్ష్యాలను సాధించాలని వలువురు వక్తలు సూచించారు. బుధవారం ఇబ్రహీంపట్నం లోని పీఎంఎస్‌హెచ్‌ఆర్ ఈ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బాలికా సాధికారత, కౌమారదశ భద్రతా క్లబ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థినులు, తల్లిదండ్రులకు కెరీర్‌గైడెన్స్,కౌన్సెలింగ్ సదస్సు.ప్రధానోపాధ్యాయులు ఎం. రాజన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో గణేష్, ఎంఈఓ బండారి మధు, సర్పంచ్ గోపి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలికల హక్కులు, కౌమారదశ మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రత, స్వీయ రక్షణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పదో తరగతి అనంతరం ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై కెరీర్ నిపుణులు సూచనలు చేశారు. ప్రముఖ రచయితలు, మోటివేషనల్ స్పీకర్లు డాక్టర్ బుర్ర మధుసూధన్ రెడ్డి, తాడూరి శ్రీనివాస్ ఆచార్య, డాక్టర్ నాగేశ్వర్ గాలిపల్లి విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని ఇబ్రహీంపట్నం గ్రామ పరిధిలో వి.బి.జి. రామ్‌జీ పథకం ద్వారా చేపట్టిన ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సీహెచ్. గణేష్ పరిశీలించారు. మన్నెగూడెం లింగారెడ్డి తోట నుంచి బంటు గంగారం తోట వరకు రోడ్డుకు ఇరువైపులా ఉపాధి హామీ కూలీలు కందకాలు తవ్వే పనులు చేపడుతున్నారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించిన ఎంపీడీవో కూలీలతో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం పనులు చేపట్టాలని, కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకుడు టీ. అంజయ్య పాల్గొన్నారు.

అటవీ భూములను సంరక్షించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

చెరువులు (వెట్‌ల్యాండ్స్) సంరక్షణ, అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: అటవీ శాఖ అధికారులు అటవీ భూములను సంరక్షి ంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. అటవీ భూములు, వన్యప్రాణుల సంరక్షణ, చెరువులు (వెట్‌ల్యాండ్స్) సంరక్షణ, అభివృద్ధి, సిట్ నియామకం తదితర అంశాలపై అటవీ శాఖ, పోలీస్, రెవెన్యూ, నీటి పారుదల, మత్స్య, వ్యవసాయ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ అటవీ భూములకు సంబంధించిన రికార్డులు, పట్టా భూములు, ప్రభుత్వ భూముల వివరాలను క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను గుర్తించాలని, ఫారెస్ట్, రెవెన్యూ భూముల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని, రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల అధికారులు సంయుక్తంగా భూముల సరిహద్దులను పరిశీలించడం, జాయింట్ సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అటవీ శాఖ భూములు, వన్యప్రాణులను అటవీ శాఖ అధికారులు సంరక్షి ంచాలని సూచించారు. అటవీ భూములను కబ్జా నుంచి కాపాడాలని, రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు



సమన్వయంతో పనిచే యాలని ఆదేశించారు.పర్యావరణ పరిం ్ష్ణ కు దోహదంచె రువులు(వెట్‌ల్యాండ్స్) నీరు నిల్వ ఉండే భూములు ప్రకృతి సమతుల్యతలో కీలకమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయా వనరులు భూగర్భ జలాల పెరుగుదలకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 157 వెట్ ల్యాండ్స్ గుర్తించామని వెల్లడించారు.ఆయా వెట్ ల్యాండ్స్ హద్దులు, పూర్తి విస్తీర్ణం, ఎఫ్ టీ ఎల్ ను రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అటవీ శాఖ, నీటి పారుదల ఇతర శాఖల సమన్వయంతో సర్వే, మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. వాటి అభివృద్ధి కోసం అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. దీంతో వలస, స్థానిక పక్షులు, జంతువులకు ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే పర్యాటక రంగం అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తు లో చెరువులు కబ్జా నుంచి రక్షి ంచవచ్చని స్పష్టం చేశారు. మొక్కల, చేపల పెంపకం, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

ిఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఉమ్మడి కరీంనగర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి,పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామంలో బుధవారం ఆయన ఎండిపోయిన పంటలను పరిశీలించారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ..వర్షాలు సకాలంలో కురవకపోవడం,సాగునీటి కొరతతో రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన పంటలు చేతికందకుండా పోతున్నాయన్నారు.పెట్టుబడుల కోసం అప్పులు చేసి వ్యవసాయం చేసిన రైతులు పంటలు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే నష్టపరిహారం అందించాలని కోరారు.పంట నష్టపోయిన రైతులకు ఎకరా వరి పంటకు రూ.30 వేల చొప్పున,పత్తి పంటకు రూ.50 వేల



చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అధికారులు సమగ్రంగా పరిశీలించి,నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న రైతులు ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోతున్నారని,ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మణికంఠ రెడ్డి,మంద సుదర్శన్,తిరుపతి రెడ్డి,రాములు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం.

.తంగళ్లపల్లి,ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండలంలోని రామన్నపల్లె,బస్వాపూర్, నరసింహుల పల్లె,ఇందిరానగర్,భారత్ నగర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక సర్పంచులు ఆత్మకూరు జ్యోతి అనిల్,పూర్మాని రాజశేఖర్ రెడ్డి, చెక్కపల్లి శరణ్య లింగారెడ్డి, చిట్యాల దేవేంద్ర వెంకన్నలతో కలిసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా మునిగల రాజు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. మద్దతు ధర కంటే తక్కువకు దళారులకు అమ్మి నష్టపోవద్దని రైతులకు సూచించారు.తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆత్మకూరు జ్యోతి అనిల్, పూర్మాని రాజశేఖర్ రెడ్డి, చెక్కపల్లి శరణ్య లింగారెడ్డి, చిట్యాల దేవేంద్ర వెంకన్న, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్, ఉప సర్పంచులు శరత్, శ్రీనివాస్, నాగ రాజు, నాయకులు లింగాల భూపతి, మందాటి తిరుపతి యాదవ్, నలువాల జలంధర్ రెడ్డి, ఎడ్ల తిరుపతి, నక్క సురేష్, సిరిసిల్ల మహేష్, దేవరాజు, కావటి మల్లేశం, చిట్యాల నాగరాజు, వార్డు మెంబర్ చేలకలపేల్లి భాను, ఇంచార్జ్ కాటు మల్లేశం, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సి.ఓ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.!! జిల్లాలో ఇటీవల నియామకమైన నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగంగా పూర్తి చేసి చార్జీ షీట్ వేస్తే బాధితులకు న్యాయంతోపాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖల సహకారంతో జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ పథకాల ప్రయోజనాలు అందిపుచ్చుకునేలా, అలాగే వారి సమస్యలను జిల్లా యంత్రాంగానికి తెలియజేసేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కింద ఇప్పటి వరకు రూ.1, 81,57,500 పరిహారం అందించామని వెల్లడించారు. ప్రతి నెలా చివరి రోజున అన్ని మండలాల్లో ఆయా శాఖల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఎస్పీ మహేష్ బి గితె మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ జయశ్రీ, ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, పరిశ్రమల శాఖ జీఎం హనుమంతు, జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి.నరేష్ నాయక్, బీపేట రాజు, భూక్య రమేష్, బడుగు లింగయ్య, జోగు రవీందర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తోట లహరి, వీర రమణయ్య, చింతోజు భాస్కర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



రైతు భరోసా పేరుతో ఫేక్ మెసేజ్‌లు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రైతు భరోసా పథకం నిధులు రైతుల ఖాతాల్లో జమ అయినట్లు వస్తున్న ఫేక్ మెసేజ్‌లు అన్నదాతలను అయోమయానికి గురిచేస్తున్నాయని యాదవ సంఘం జిల్లా నాయకుడు నూనె శ్రీనివాస్ యాదవ్ ఒక ప్రకటనలోఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయకముందే డబ్బులు జమ అయినట్లు మెసేజ్‌లు రావడం రైతులను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోందని పేర్కొన్నారు.అయితే ఖాతాల్లో ఎలాంటి నగదు జమ కాలేదని బ్యాంకు అధికారులు చెప్పడంతో రైతులు నిరాశకు గురయ్యారు.ఈ విషయంపై సంబంధిత ఏఈఓను ఫోన్ ద్వారా సంప్రదించగా,వచ్చిన మెసేజ్ ఫేక్ అని తెలిపినట్లు రైతులు పేర్కొంటున్నారన్నారు.రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు తప్పుడు మెసేజ్‌లు పంపుతున్న వారెవరో గుర్తించి,వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇలాంటి ఫేక్ మెసేజ్‌లను అరికట్టేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం రైతులను మభ్యపెట్టకుండా,రైతు భరోసా పథకం నిధులను వెంటనే విడుదల చేసి అన్నదాతలకు అండగా నిలవాలని నూనె శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

అభివృద్ధి పనులపై సర్పంచ్ క్షేత్రస్థాయి పరిశీలన



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల కేంద్రంలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై సర్పంచ్ మామిడి రాజు బుధవారం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బతుకమ్మ ఘాట్ సుందరీకరణ,చెక్‌డ్యామ్ నిర్మాణంతో పాటు దోబీ ఘాట్ వద్ద రైతులకు రాకపోకల ఇబ్బందులు తొలగించేలా కల్వర్టు నిర్మాణానికి సంబంధించిన స్థలాలను పరిశీలించారు.గ్రామ ప్రజలు,రైతులకు ప్రయోజనం చేకూరేలా పనులు చేపట్టాలని అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సహాయ ఇంజినీర్ దిలీప్,పంచాయతీరాజ్ శాఖ సహాయ ఇంజినీర్ రాజేష్,వార్డు సభ్యుడు రాకం సుమన్,క్షేత్ర సహాయకుడు వేణు,పంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

నీటి వనరులను సక్రమంగా వినియోగించుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులు ఆరుతడి పంటలను వేయాలని మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ సూచించారు.మండలంలోని పెద్దలింగాపూర్ రైతు వేదికలో బుధవారం ఆయన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వరికి బదులుగా తక్కువ నీటి అవసరం ఉన్న ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టి,వ్యవసాయంలో నష్టాలను తగ్గించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సురేష్,ఎంపీడీవో శశికళ,ఇరిగేషన్ ఏఈ దిలీప్,ఏఈవో మోనిక, పశువైద్యాధికారి పూర్ణ చంద్రిక,ఏపీఎం కుమారస్వామి,వ్యవసాయ అధికారి ప్రవీణ్,పెద్దలింగాపూర్ సర్పంచ్ గన్నేరం వసంత,రామోజీపేట సర్పంచ్ చొప్పరి భూమయ్య,ఉపసర్పంచ్‌లు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్, డీఈఓలకు వినతిపత్రం అందజేసిన మోడల్ స్కూల్స్ జేఏసీ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ ప్రసూనాంబ,జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాములకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు వినతి పత్రం అందించారు.మోడల్ స్కూల్ ఉద్యోగుల సుదీర్ఘ సమస్యలను పదిహేను రోజులలోపు పరిష్కరించాలని గత నెల ఎనిమిదవ తేదీన ప్రభుత్వానికి నోటీసు ఇచ్చామని,గడువు పూర్తయినప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన రాకపోవడంతో దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చిందని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తెలిపారు. సున్నా ఒకటి సున్నా హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని,కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్,మ్యాచింగ్ గ్రాంట్,కరువు భత్యం బకాయిలు తక్షణమే విడుదల చేయాలని వినతి పత్రంలో కోరారు.అలాగే ట్రైనింగ్ గ్రాడ్యుయేట్ టీచర్లకు



నోషనల్ సర్వీస్ వర్తింపజేయడం, మూడువందల పదిహేడో జీవోను అమలు చేస్తూ పదోన్నతులు కల్పించడం,పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లకు జూనియర్ లెక్చరర్ కేడర్ వర్తింపుతో పాటు హిందీ పీజీటీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.వీటితో పాటు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ అమలు చేయడం,క్రమబద్ధమైన ప్రకటన ద్వారా ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి అవర్ బేస్డ్ టీచర్లకు కనీస వేతనం అందించాలని వినతి పత్రంలో పేర్కొంటూ, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను తీర్చాలని కోరారు.

ఎల్ నినోపై సంగంపల్లిలో అవగాహన సదస్సు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే జగిత్యాల మండలం రూరల్ సంగంపల్లి గ్రామంలో ఖిఎల్ నినోఖి ప్రభావం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ఎల్ నినో వలన ఏర్పడే పరిస్థితులు, దానివల్ల తలెత్తే సమస్యలను గ్రామస్థులకు సమగ్రంగా వివరించారు. రాబోయే రోజుల్లో నీటిభద్రత కోసం ప్రజలంతా నీటిని ఎంతో పొదుపుగా వాడుకోవాలని,అలాగే విద్యుత్తును కూడా ఆదా చేయాలని కోరారు. రైతులు కేవలం వరి పంటపైనే ఆధారపడకుండా,తక్కువ నీటితో సమర్థవంతంగా పండే ప్రత్యామ్నాయ పంటలైన చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నువ్వులు కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.ఎల్ నినో ప్రభావం పట్ల ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ప్రజలు కూడా ప్రభుత్వ సూచనలను పాటిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

అర్హులైన లబ్ధిదారులను త్వరితగతిన గుర్తించాలి.

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల నియోజక వర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంపీడీవోలతో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించి, వారికి త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ అందజేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని, ఈ ప్రక్రియలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లు చిరంజీవి రమాదేవి నీరజ భీమేష్ ఎంపీఓ వాసవి పాల్గొన్నారు.

పట్టణంలో శివం గ్రేట్ స్లీప్ స్టోర్‌ను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలో కరీంనగర్ రోడ్డులోని టీవీఎస్ షోరూమ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన "శివం గ్రేట్ స్లీప్ స్టోర్" ఫర్నిచర్ షాప్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్యలు కలిసి వైభవంగా ప్రారంభించారు.రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించిన అనంతరం,వారు షోరూమ్‌లోని వివిధ రకాల ఫర్నిచర్ మోడళ్లను పరిశీలించి యాజమాన్యానికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.పట్టణ ప్రజలకు నాణ్యమైన స్లీప్ సొల్యూషన్స్,ఫర్నిచర్ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు,కౌన్సిలర్లు ప్రశాంత్ రావు,దయల చంద్రకళ శంకర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,మాజీ ఎంపీపీ మహేష్,మాజీ సర్పంచ్ నరేష్‌లతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల నియోజక వర్గానికి చెందిన 11మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 6 లక్షల 70 వేల రూపాయల విలువ గల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో రాయికల్ ఏఎంసి చైర్మెన్ రవీందర్ రావు, సర్పంచులు ప్రసాద్,ఆకుల మల్లేశం, నీరటి శ్రీనివాస్,జగిత్యాల మాజీ కో ఆప్షన్ సభ్యులుశ్రీనివాస్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



సబ్ జైలును సందర్శించిన డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి సరిత

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..:



జగిత్యాల పట్టణం లోని ప్రత్యేక సబ్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సరిత మట్ట బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె జైలు లోని ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలు, ఆరోగ్యం, వసతి మరియు అందుతున్న మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయ సేవలు, వారి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించారు. న్యాయ సహాయం అవసరమైన ఖైదీలకు తగిన న్యాయ సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. చంద్ర మోహన్ , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సి. అనురాధ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అండ

జరీనా బేగం వైద్య చికిత్సకు రూ.2.50 లక్షల ఎల్ఓసీ

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణంలోని 38వ వార్డుకు చెందిన జరీనా బేగం మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం స్థానిక కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా జరీనా బేగం వైద్య చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50 వేల విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు.మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే నివాసం లో జరీనా బేగం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కూసరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రేచపల్లిలో లేగ దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ

సారంగాపూర్ ప్రభాత వార్త : పశువుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం రేచపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించారు.జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ నెల 2 నుంచి 7వ తేదీ వరకు లేగ దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో మొత్తం 28 లేగ దూడలకు నట్టల నివారణ మందులను అందజేశారు.ఈ సందర్భంగా పశువుల ఆరోగ్యాన్ని కాపాడటంలో నట్టల నివారణ మందుల ప్రాధాన్యతను వివరించారు. పాడి రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస మహేష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సునీల్, వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ మారిశెట్టి శ్రీనివాస్ బాబు, వెటర్నరీ అసిస్టెంట్ కొండల్, కార్యాలయ సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిధుల వరద ఎక్కడ బండి సంజయ్

వైద్యుల అంజన్ కుమార్‌కరీంనగర్ కార్పొరేషన్‌లో అవినీతిపై చర్యలేవి

సొంత కార్పొరేటర్ల అవినీతిని గుర్తించిన బండి సంజయ్ చర్యలు తీసుకోవాలి

గత పాలకవర్గం అవినీతిపైనా ఎందుకు మౌనం

కరీంనగర్,ప్రభాతవార్త



కరీంనగర్ నగరపాలక సంస్థలో అవినీతి జరుగుతోందని స్వయంగా గుర్తించిన కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్.. అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడుతున్నారని తన పార్టీ కార్పొరేటర్లనే హెచ్చరించిన బండి సంజయ్.. వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో స్పష్టం చేయాలని ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజలకు ఇచ్చిన హామీల సంగతేంటి..?ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నమ్మి నగర ప్రజలు ఓట్లేశారని, ఇప్పుడు ఆ హామీల అమలులో పురోగతి కనిపించడం లేదని అంజన్ కుమార్ విమర్శించారు. నగరాభివృద్ధికి నిధుల వరద తీసుకొస్తామని చెప్పిన బండి సంజయ్.. ఇప్పటివరకు కేంద్రం నుంచి ఎంత నిధులు తీసుకొచ్చారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రారంభిస్తున్న అభివృద్ధి పనులు యూఐడీఎఫ్ నిధులతో చేపడుతున్నవేనని, యూసీఎఫ్ పనులకు సంబంధించిన టెండర్లు కూడా పూర్తయ్యాయని పేర్కొన్నారు.ఈ నిధుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వ హామీతోనే అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కరీంనగర్ అభివృద్ధిపై సానుకూలంగా ఉన్నారని, నగర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.గత పాలకవర్గం అవినీతిపై చర్యలేవి...?గతంలో నగరపాలక సంస్థలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నప్పటికీ, ప్రస్తుత పాలకవర్గం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలో బాధ్యతల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికీ వ్యవస్థలోనే ఉన్నారని పేర్కొన్నారు. గత పాలకవర్గంపై చర్యలు తీసుకోకుండా, ప్రస్తుత పాలకవర్గంలో అవినీతి ఆరోపణలు వస్తున్నా పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.మేయర్ ఎన్నిక సమయంలో బీఆర్ఎస్, ప్రస్తుత పాలకపక్షం మధ్య జరిగిన రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ.. రెండు పక్షాల మధ్య రాజకీయ అవగాహన ఉందని ఆరోపించారు. నగరంలో గతంలో జరిగిన అవినీతి, ప్రస్తుతం వస్తున్న ఆరోపణలపై సమగ్రంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తాంకరీంనగర్ కార్పొరేషన్‌లో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేస్తామని అంజన్ కుమార్ తెలిపారు. అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, గంట శ్రీనివాస్, కాంతల జగన్‌రెడ్డి, చారకొండ బుచ్చిరెడ్డి, పడిశెట్టి భూమయ్య, కల్లపల్లి బాలరాజు, సరిల్ల ప్రసాద్, కంకణాల అనిల్, ఇమ్రాన్, సత్తం శ్రీకాంత్, పహాడ్ పెంట శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుంది

!ప్రజా సమస్యలను గాలికొదిలేసి చిల్లర రాజకీయాలెందుకు?

అభివృద్ధిపై దృష్టి సారించాలి.

కరీంనగర్, ప్రభాతవార్త



:కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా తయారైందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. గత బీఆర్ఎస్ పాలకవర్గంలో కీలకంగా వ్యవహరించిన వారే ప్రస్తుతం బీజేపీ పాలకవర్గంలో కొనసాగుతున్నారని, అలాంటి వారిని సాధువులుగా చిత్రీకరించడం ఎలా సాధ్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను ప్రశ్నించారు.బుధవారం సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పాలకవర్గంపై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీజేపీ నేతల హామీలను నమ్మి ప్రజలు మార్పు కోరుతూ ఓట్లు వేశారని, కానీ ప్రస్తుతం నగరంలో పరిస్థితులు ఏమాత్రం మారలేదని అన్నారు. ఒకప్పుడు అటువైపు ఉన్నవారు ఇటువైపు, ఇటువైపు ఉన్నవారు అటువైపు మారి పరస్పరం అవినీతి ఆరోపణలు చేసుకుంటూ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.నగర ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం చూపాలని, విలీన గ్రామాల డివిజన్లలో అభివృద్ధి పనులు చేపట్టాలని, అంతర్గత రోడ్లను బాగు చేయాలని, పౌర సేవలను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. వీటిని పక్కనపెట్టి నాలుగు రోజులకోసారి మీడియా ముందుకు వచ్చి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని, అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యూఐడీఎఫ్‌కు సంబంధించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తోందని, యూసీఎఫ్‌లోనూ 75 శాతం నిధులను ప్రభుత్వమే సమకూరుస్తోందని తెలిపారు. కరీంనగర్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్‌కుమార్ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ అవకాశాలను వినియోగించుకుని నగర అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు.బీఆర్ఎస్ నాయకుల వద్ద నిజంగానే ఆడియో రికార్డులు, అవినీతికి సంబంధించిన ఆధారాలు ఉంటే వాటిని ఎందుకు దాచిపెడుతున్నారని ప్రశ్నించారు. ఆ రికార్డులను వెంటనే ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. అమ్మవారి ఆలయంలో ప్రమాణం చేసే ధైర్యం రెండు పార్టీల నాయకులకు లేదని వ్యాఖ్యానించారు.ఇకపై కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల రాజకీయ బాగోతాలను ప్రజల ముందు బట్టబయలు చేస్తామని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. పరస్పర విమర్శలు, చిల్లర రాజకీయాలు పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ గంట శ్రీనివాస్, నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడి రమేష్, దన్నా సింగ్, షబానా మహమ్మద్, దండి రవీందర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, కుర్ర పోచయ్య, లక్కిరెడ్డి కిరణ్ రెడ్డి, సాయిరాం, జిలుకర రమేష్, ఖలీల్, సుదర్శన్, హనీఫ్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు బ్యాంకర్లు అండగా నిలబడాలి.

కరువు వేళ మానవతా దృక్పథంతో వ్యవహరించాలి.

రుణాల వాయిదాలు చెల్లించాలని ఒత్తిడి చేయొద్దు.

రుణాలు ఇచ్చి వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలి

పంట రుణాల పునర్వ్యవస్థీకరణ ద్వారా రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించాలి

కరీంనగర్,కలెక్టర్ చిత్రా మిశ్రా.

కరీంనగర్, ప్రతినిధి :



ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్నందున అర్హులైన రైతులకు బ్యాంకర్లు అండగా నిలవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. బ్యాంక్ అధికారులను ఆదేశించారు. కరువు వేళ సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించి పంట రుణాల పునర్వ్యవస్థీకరణ ద్వారా రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించాలని కలెక్టర్ కోరారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఐడీఓసీలోఆర్డీవోలు షర్మిల, జల కుమారితో కలిసి ఎల్ డీఎం ఉమా శంకర్, ఆర్ బీఐ ఏజీఎం చిరంజీవి, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, ఇతర బ్యాంక్ ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహించారు. రైతులకు అందించాల్సిన రుణ సదుపాయాలు, రుణాల పునర్వ్యవస్థీకరణ తదితర అంశాలపై సమీక్షి ంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోనికరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్, హుజురాబాద్ మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా గుర్తించిందన్నారు.పాక్షి క కరువు మండలాల్లో 36 నెలల వరకు(ఏడాది మారటోరియం+24 నెలలు) రుణాలను మధ్యకాలిక రుణాలుగా మార్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కరువు పరిస్థితుల కారణంగా రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్యాంకర్లు బలవంతపు రుణ వసూళ్లకు పాల్పడవద్దని స్పష్టం చేశారు. అర్హులైన రైతులకు కొత్త రుణాలు అందించి వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల కు అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని సూచించారు.మండలాల వారీగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి.. రైతు వేదికలు, గ్రామసభల ద్వారా బ్యాంకులు అందిస్తున్న సేవలు వివరించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా రైతులకు అందించిన రుణాలపై నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాలి.జిల్లా వ్యాప్తంగా అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉద్యాన శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ ల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసే రుణాలను అర్హులకు బ్యాంకు సిబ్బంది అందించేలా చర్యలు చేపట్టాలన్నారుఆర్థిక సమ్మిళిత సంతృప్త ప్రచారంలో అందరూ పాల్గొనాలి.జిల్లాలోని ప్రతి పౌరుడికి బ్యాంకింగ్, బీమా, పింఛను సదుపాయాలు అందించడమే లక్ష్ యంగా జరుగుతున్న ఆర్థిక సమ్మిళిత సంతృప్త ప్రచారంలో ప్రజలు పాల్గొనాలని కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు. బ్యాంకు ఖాతాల పునరుద్ధరణ, ఈ కేవైసీ , బ్యాంకుల అందించే బీమా పథకాలు, ఇతర రుణాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కరీంనగర్ వార్త

డీఈఓగా తిరుపతిరావుకు అదనపు బాధ్యతలు

.శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోల సంఘం నాయకులు.

కరీంనగర్,ప్రభాతవార్త



:జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వై. తిరుపతిరావుకు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించడంతో టీఎన్జీవోల సంఘం కరీంనగర్ శాఖ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శాఖ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు ఆధ్వర్యంలో తిరుపతిరావును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం, టీఎన్జీవోల డైరీ అందించి అభినందించారు. ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం,శాఖల సమన్వయంపై చర్చించి పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్రసంఘ నాయకులు సర్దార్ హర్మిందర్ సింగ్, రాగి శ్రీనివాస్, రాజేష్ భరద్వాజ్, లవకుమార్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, శంకర్ తదితర ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలి

శాతవాహన యూనివర్సిటీ వీసీకి ఏబీవీపీ వినతి

కరీంనగర్, ప్రభాతవార్త :



శాతవాహన విశ్వవిద్యాలయంలో సీపీజీఈటీ2026 స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏబీవీపీ శాతవాహన యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో వైస్ ఛాన్సలర్‌కు వినతిపత్రం అందజేశారు.వందలాది సీట్లు ఖాళీ విద్యార్థులకు నష్టంసీపీజీఈటీ మొదటి, రెండో విడత కౌన్సెలింగ్ పూర్తయినప్పటికీ విశ్వవిద్యాలయ పరిధిలోని పలు కోర్సుల్లో వందలాది సీట్లు ఖాళీగా ఉన్నాయని విష్ణు తెలిపారు. యూనివర్సిటీ క్యాంపస్‌తో పాటు అనుబంధ కళాశాలల్లోనూ సీట్లు భర్తీ కాకపోవడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో అధిక ఫీజులు చెల్లించే స్థోమత లేక పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి వెంటనే స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేయాలని యూనివర్సిటీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నితిన్, రోహిత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నేడు బోయిన్ పల్లి లో ఎమ్మెల్యే పర్యట

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నేడు పర్యటించనున్నట్లు బోయిన్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సువీన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

హుజురాబాద్ బస్టాండ్‌ను విస్మరిస్తున్న ఆర్టీసీ బస్సులు.

... స్పందించాలని ప్రజల విజ్ఞప్తి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

వరంగల్ కరీంనగర్ ప్రధాన రహదారి ఏర్పడినప్పటి నుండి హుజురాబాద్ పట్టణానికి రాకుండా రోజూ వేలాది వాహనాలు బైపాస్ మీదుగా వెళ్తుండటంతో స్థానికులకు రవాణా సౌకర్యాలు కష్టతరంగా మారుతున్నాయి. దీనికి తోడు తెలంగాణ ఆర్టీసీ అధికారులు వరంగల్ కరీంనగర్ మధ్య ఏసీ బస్సులు, సూపర్ లగ్జరీలు, డిలక్స్, అదనపు నాన్ స్టాప్ బస్సులను నడుపుతూ.. అవీ ఏవీ హుజురాబాద్ బస్టాండ్‌ను టచ్ చేయకుండానే వెళ్ళిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో హుజురాబాద్ మీదుగా ఐదారు వందల బస్సులు రాకపోకలు సాగించేవని, ప్రస్తుతం సరైన రవాణా సౌకర్యం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సామాజిక ఉద్యమ నేత వేల్పుల ప్రభాకర్ తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి...ఈ రవాణా సమస్యపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే



స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు కోరుతున్నారు. రాజకీయ నాయకులు, అధికారులు ఈ సమస్యపై స్పందించి ప్రతి బస్సు హుజురాబాద్ బస్టాండ్‌లోకి వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులకు వినతి పత్రం...ఈ సమస్య పరిష్కారం కోసం కరీంనగర్ డిప్యూటీ ఆర్ఎం భూపతి రెడ్డికి, హుజురాబాద్ డిఎం దయాకర్ కి ప్రతి బస్సు హుజురాబాద్‌లో ఆపాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నేత వేల్పుల ప్రభాకర్, మోర సతీష్, బి. కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి రైతాంగానికి, ప్రజలకు పిలుపునిచ్చారు. నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఈ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో 36వ జాతీయ మహాసభల సందర్భంగా 36 బెలూన్లను ఎగురవేసి మహాసభల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగం సంక్షోభం, కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ విధానాలు, రైతుల హక్కులు తదితర అంశాలపై ఈ మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. నవంబర్ 15వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని, అదేవిధంగా పదివేల మందితో రెడ్ షర్ట్ వాలంటీర్ల భారీ కవాతు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి రైతు సంఘాల నాయకులు, ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో ఈ మహాసభలకు హాజరుకానున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని వాసుదేవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పెట్టుబడులు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నాయని, మరోవైపు ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల రైతుల ఆదాయం గణనీయంగా పడిపోతోందన్నారు. సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక అనేకమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర లభించడం లేదని, మార్కెట్‌లో దళారులు, వ్యాపారుల దోపిడీ పెరిగిపోతోందని విమర్శించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాల్సిన కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో నిరక్ష్యాన్ని వహిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే అన్ని పంటలకు ఉత్పత్తి వ్యయానికి అదనంగా 50 శాతం కలిపి కనీస మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధమైన హామీ కల్పించాలన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోయాయని, దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఆహార పంటలకు ఎకరానికి రూ.50 వేలు, వాణిజ్య పంటలకు ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలు అందించాలని, నష్టపోయిన రైతులకు ఎలాంటి షరతులు లేకుండా పరిహారం చెల్లించాలని కోరారు. రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించాలి వ్యవసాయ రంగంలో పెరుగుతున్న




పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడులను ప్రభుత్వమే భరించే విధంగా విధానాలు రూపొందించాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు నెలకు రూ.5 వేల చొప్పున పెన్షన్ ప్రకటించి అమలు చేయాలని కోరారు. రైతులు వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కౌలు రైతులకు గుర్తింపు, రుణమాఫీ కల్పించాలి భూమిని సాగు చేస్తున్న కౌలు రైతులు ప్రభుత్వ పథకాలకు, బ్యాంకు రుణాలకు దూరమవుతున్నారని తెలిపారు. భూమి యాజమాన్యంతో సంబంధం లేకుండా వాస్తవంగా సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పంట నష్టపరిహారం, రుణ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రైతుల వ్యవసాయ రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేయాలని, రైతులకు కొత్త పంట రుణాలు అందించాలని కోరారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, రైతులకు నష్టం కలిగించే విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలను రైతాంగం ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా జరిగిన రైతాంగ పోరాటాల స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు గత మూడు సంవత్సరాలుగా రైతు సంఘం నిర్వహించిన కార్యక్రమాలు, పోరాటాలను సమీక్షించుకోవడంతో పాటు రాబోయే కాలంలో చేపట్టాల్సిన కర్తవ్యాలను నిర్దేశించుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. దేశ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ, రైతుల హక్కుల సాధన కోసం భవిష్యత్తు పోరాట కార్యాచరణను ఈ మహాసభలు ప్రకటిస్తాయని వెల్లడించారు. కావున కరీంనగర్ జిల్లాలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాస్వామికవాదులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నల్లగొండకు తరలివచ్చి 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మిల్కూరి వాసుదేవరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బాసిర సంపత్ రావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కాయిత లింగారెడ్డి, శీలం అశోక్, ప్రజా సంఘాల నాయకులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచిన గ్రామస్తులు

ఇల్లందకుంట, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన బూర్ల రంజిత్ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందగా, అతని మిత్రులు, గ్రామస్తులు రూపాయలు 57,500 నగదును వారి కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. నిరుపేద కుటుంబానికి చెందిన బూర్ల రంజిత్ మృతికి చింతిస్తూ, అతనికి ఇద్దరు కూతుర్లు, భార్య ఉండగా పదో తరగతి స్నేహితుల బృందం, సిరిసేడు యువకులు, పద్మశాలి కుల బంధువులు ఆర్థికంగా అండగా నిలిచారు. పిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అందరూ కలిసి రూ.57,500 సేకరించారు. ఇందులో రూ.50,000ను రంజిత్ పెద్ద కుమార్తె పేరుపై పోస్టాఫీస్‌లో పదేళ్ల ఫిక్స్‌డ్



డిపాజిట్ చేయగా, మిగిలిన రూ.7,500ను ఆయన భార్య కుటుంబ అవసరాల కోసం అందజేశారు. కష్టకాలంలో మానవత్వంతో స్పందించి కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు, బంధువుల సేవను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్ది శివకుమార్, కొక్కుల లక్ష్మీపతి, చేరాల వైకుంఠం, కురిమిండ్ల రాజు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



మార్కెట్ కమిటీ నిరక్ష్యంతో కోట్లాది రూపాయల పరికరాల నిర్వీర్యం..

బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ నిరక్ష్యంతో కోట్లాది రూపాయల పరికరాల నిర్వీర్యం అవుతున్నాయనిబిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆరోపించారు. జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో కోట్లాది రూపాయల విలువైన ఎలక్ట్రానిక్ కాంటాలు, వడ్ల తూర్పులా పట్టే మిషిన్లు, టార్పాలిన్ కవర్లను ఉన్నప్పటికీ రైతులకు అందుబాటులో లేకపోవడం అవి తుప్పు పట్టి నష్టం వాటిల్లుతున్నప్పటికీ మార్కెట్ పాలకవర్గం పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. మార్కెట్లో అసాంఘిక శక్తులకు నిలియంగా మారడం వలన రైతులు అరకొర పంట వచ్చినప్పుడు అట్టి వడ్లను రోడ్లపై పోస్తూ ప్రయాణికులు ఇబ్బందికి గురవుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ పాలకవర్గం నిరక్ష్యంతో కండ్లకు కట్టినట్లు కనపడుతుందని రైతులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మార్కెట్ యార్డ్ ను రైతులకు అందుబాటులో తేవాలని లేని పక్షంలో రైతులతో ఆందోళన చేపడుతామని అన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగాలి

...జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

...జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



మహిళలు ఆర్థికంగా ఎదగాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. జమ్మికుంట పట్టణ పరిధిలోనీ అర్పిలతో పాత మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి అధ్యక్షతన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ అర్పిల పనితీరుపై టార్గెట్ ఇచ్చిన ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని, మహిళా సంఘాలకు లోన్ అందిస్తూ ఇందిరా మహిళా శక్తి కింద యూనిట్ లను ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సహించాలని వారు అన్నారు. మహిళల ఆర్థిక ఎదుగుదలనే లక్ష్యంగా పని చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. మల్లీశ్వరి, సి.ఎల్,అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్ ప్రవళిక మృతికి జగిత్యాల డిపో ఉద్యోగుల నివాళి

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



మణుగూరు డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రవళిక అకాల మరణం పట్ల జగిత్యాల డిపో ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల డిపోలో ఉద్యోగులు కొవ్వొత్తులు వెలిగించి ప్రవళికకు నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రవళిక ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఒప్పందాల అమలుకు రాజకీయ అడ్డంకులు!

ఆర్జీ1 జీఎం కార్యాలయం ముట్టడిలో ఏఐటీయూసీ నేత మడ్డి ఎల్లాగౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణిలో కార్మిక సమస్యల పరిష్కారానికి యాజమాన్యం కుదుర్చుకున్న ఒప్పందాలు రాజకీయ జోక్యంతోనే అమలుకు నోచుకోవడం లేదని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ ఆరోపించారు. ఆర్ఎల్‌సీ సమక్షంలో ఆగస్టు 27న 23 డిమాండ్లపై కుదిరిన ఒప్పందాలకు వెంటనే సర్క్యులర్లు జారీ చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం ఏఐటీయూసీ ఆర్జీ1 బ్రాంచి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలపై జూన్ 8న సమ్మె నోటీసు ఇవ్వగా, చర్చల అనంతరం 23 డిమాండ్లపై ఒప్పందం కుదిరిందన్నారు. అయినా మెడికల్ బోర్డుల నిర్వహణ, మారుపేర్ల సమస్య, డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ, సొంతింటి పథకం అమలు కావడం లేదని విమర్శించారు. గనుల్లో బూట్లు, హెల్మెట్లు, డ్రిల్ రాడ్లు, యంత్రాల విడిభాగాల కొరతను తీర్చాలని కోరారు.విద్యుత్ సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన రూ.59 వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం ఇప్పించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం ఎన్నికలకు ఏఐటీయూసీ సిద్ధంగా ఉందన్నారు. సీఎండీ జోక్యం చేసుకుని పెండింగ్



సమస్యలను పరిష్కరించకుంటే మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్జీ1 బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, సహాయ కార్యదర్శి మాదన మహేష్, ఉపాధ్యక్షులు సంకె ఆశోక్, బోగ సతీష్‌బాబు, ఎస్.వెంకట్‌రెడ్డి, సిద్ధమల్ల రాజు, దొంత సాయన్న, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేష్, ఇజ్జగిరి రాజు, బొల్లి శ్రీనివాస్, ఏ.వి.ఎస్. ప్రకాశ్, తాళ్లపెల్లి శ్రీనివాస్, మారుపేర్ల బాధితుల సంఘం నాయకుడు లంక శ్రావణ్‌గౌడ్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను తప్పుదోవ పట్టించొద్దు....

కాలేశ్వరం నీళ్ల పేరుతో రైతులను మోసం చేశారు..

ఎలినో కరువుపై దుష్ప్రచారం తగదు.. ..

బీఆర్ఎస్ నేతలు వాస్తవాలు మాట్లాడాలి..

విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉండవు..

రైతులకు సబ్సిడీ విత్తనాలు, భూసార పరీక్ష నివేదికల పంపిణీ..

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: రైతులను తప్పుదోవ పట్టిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని బీఆర్ఎస్ నేతలు ప్రయత్నించడం సరికాదని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. ఎలినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని రైతులు, ప్రజలు నమ్మవద్దని సూచించారు.వ్యవసాయానికి రోజుకు 12 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తామని, విద్యుత్ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల, అల్లిపూర్ గ్రామాల్లో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యాలయంలో రైతులకు సబ్సిడీపై విత్తనాలు, భూసార పరీక్ష నివేదికలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో నీటి లభ్యతలో ఇబ్బందులు ఎదురవడం సహజమని పేర్కొన్నారు. అయితే వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని భరోసా ఇచ్చారు.కాలేశ్వరం నీళ్లపై లెక్కలు చెప్పాలికాలేశ్వరం ప్రాజెక్టు నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతానికి నీటిని సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని విజయరమణరావు విమర్శించారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాలకే నీటిని మళ్లించారని ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్కడికి వెళ్లినా ఈ



ప్రాంతాన్ని కాలేశ్వరం నీళ్లు ముందుగా తాకుతాయని చెప్పి రైతులను నమ్మించారని, ఆ హామీలు ఆచరణలో నెరవేరలేదని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎక్కడెక్కడికి నీటిని సరఫరా చేశారో స్పష్టమైన లెక్కలు చెప్పాలని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. మాటలతో రైతులను మభ్యపెట్టడం మానుకోవాలని హితవు పలికారు.ఎలినో ప్రభావంపై తప్పుడు ప్రచారం తగదుప్రపంచవ్యాప్తంగా ఎలినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నాయని, దీనిని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆపాదిస్తూ బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ప్రపంచమంతా ఎలినో ప్రభావం ఉంటే అక్కడ కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే కరువుకు కారణమవుతుందా అని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కరోనా మహమ్మారి వచ్చిందని, దానికి ఆ ప్రభుత్వమే కారణమని చెప్పగలమా? అని వ్యాఖ్యానించారు. ప్రకృతి వైపరీత్యాలను రాజకీయాలకు ముడిపెట్టకుండా వాస్తవాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినపల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వ్యవసాయ శాఖ ఏవో, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఖాతాదారుడికి అర్హత మేరకు ఓడీ..

రూపే కార్డులతో ప్రమాద బీమా ప్రయోజనాలు!

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బ్యాంకర్లకు ఆదేశం

డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో బ్యాంకుల పనితీరుపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని బ్యాంకు ఖాతాదారులందరికీ అర్హతను బట్టి ఓవర్ డ్రాఫ్ట్ (ఓడీ) సౌకర్యం కల్పించాలని, రూపే డెబిట్ కార్డులు పొందిన ప్రతి ఒక్కరూ వాటిని యాక్టివేట్ చేసుకుని ప్రమాద బీమా ప్రయోజనాలు పొందేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీతో కలిసి బ్యాంకర్లతో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశంలో ఆయన బ్యాంకుల పనితీరు, వార్షిక రుణ ప్రణాళిక, సామాజిక భద్రతా పథకాల అమలుపై సమీక్షించారు. ప్రస్తుత సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో బ్యాంకులు అందించే ఆర్థిక సదుపాయాలపై ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో ఆర్థిక అక్షరాస్యత శిబిరాలు ఏర్పాటు చేసి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బీవై), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై), అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) ప్రయోజనాలను వివరించాలని, అర్హులైన వారందరినీ పథకాల్లో చేర్పించాలని తెలిపారు. సురక్ష బీమా యోజనకు ఏడాదికి రూ.20 ప్రీమియంతో ప్రమాద బీమా, జీవన్ జ్యోతి బీమా యోజనకు రూ.436 ప్రీమియంతో జీవిత బీమా అందుబాటులో ఉన్నాయని, ఈ రెండు పథకాల ప్రీమియం సాధారణంగా మే, జూన్ నెలల్లో ఖాతాల నుంచి మినహాయిస్తారని ప్రజలకు తెలియజేయాలన్నారు. సురక్ష బీమా యోజనలో నమోదైన అర్హులకు రూ.10,000 వరకు ఓవర్ డ్రాఫ్ట్ పొందే అవకాశం ఉందని, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఖాతాదారులకు కూడా రూ.10,000 వరకు ఓడీ సౌకర్యంపై అవగాహన కల్పించాలని చెప్పారు. సెప్టెంబర్ 30, 2026 నాటికి జిల్లాలో బ్యాంకుల మొత్తం

వ్యాపారం రూ.18,498 కోట్లకు చేరగా, డిపాజిట్లు రూ.8,708.32 కోట్లు, అడ్వాన్సులు రూ.9,789.68 కోట్లుగా నమోదయ్యాయని తెలిపారు. క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి 112.42 శాతంగా ఉందని, 2026-27 వార్షిక రుణ ప్రణాళికలో రూ.7,358.40 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు రూ.4,047.34 కోట్ల రుణాలు పంపిణీ చేసి 55 శాతం సాధించినట్లు వివరించారు. ప్రాధాన్యత రంగాల రుణ లక్ష్యాలను చేరుకునేందుకు కార్యాచరణ రూపొందించాలని, వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, బలహీన వర్గాలకు రుణాల పంపిణీపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో జీవన్ జ్యోతి బీమా యోజన కింద 1,86,285 మంది, సురక్ష బీమా యోజన కింద 5,97,025 మంది బీమా పరిధిలో ఉన్నారని, అటల్ పెన్షన్ యోజనలో 42,557 మంది నమోదు కాగా, జన్ ధన్ యోజన కింద 2,71,825 ఖాతాలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 2,29,112 రూపే కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఇంకా బీమా పథకాల్లో చేరని అర్హులను గుర్తించి నమోదు చేయాలని, గ్రామస్థాయిలో బ్యాంకింగ్ సేవలు, రుణాలు, బీమా ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, లీడ్ బ్యాంక్ మేనేజర్ డి. ప్రవీణ్ కుమార్, ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ వెంకటేష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ కే. నాగరాజు, ఆర్బీఐ అధికారి గోరేఖ, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



సహకార రంగంలో నాలుగు సోలార్ ప్లాంట్లతో పెద్దపల్లికి రాష్ట్రస్థాయి గుర్తింపు : కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సహకార రంగంలో సౌర విద్యుత్ ఉత్పత్తికి పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు సాధించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన ఒక మెగావాట్ సామర్థం గల సోలార్ ప్లాంట్‌ను విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానం చేసే ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. బుధవారం రాఘవపూర్ గ్రామంలోని ట్రాన్స్‌కో కార్యాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ప్లాంట్ సింక్రనైజేషన్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఒక్కొక్కటి ఒక మెగావాట్ సామర్థం కలిగిన 4 సోలార్ ప్లాంట్లను సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో ఈ తరహాలో నాలుగు ప్లాంట్లను ఏర్పాటు చేసిన జిల్లా పెద్దపల్లి కావడం విశేషమని అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్), సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రాఘవపూర్‌లోని ప్లాంట్ గ్రిడ్‌తో అనుసంధానం కావడంతో ఇక నుంచి రోజువారీగా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమవుతుందని తెలిపారు. సోలార్ ప్లాంట్ల అధికారిక ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నామని, వచ్చే వారం ప్రభుత్వ విప్, శాసనసభ్యుల సమయాన్ని అనుసరించి రాఘవపూర్‌లో కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు చెప్పారు. ఈ పరిశీలనలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, ట్రాన్స్‌కో ఎస్ఈ గంగాధర్, రెడ్‌కో డీఎం మనోహర్, టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు పత్తిని మార్కెట్‌కు తీసుకురావద్దు జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం (నేడు) పత్తి క్రయవిక్రయాలు నిలిపివేస్తున్నందున రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురావద్దని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి సూచించారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం జిల్లాలో బుధ, గురువారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మార్కెట్ యార్డుకు బుధవారం రైతులు తీసుకువచ్చిన పత్తికి సంబంధించిన కాంటాలు గురువారం నిర్వహించాల్సి ఉండటంతో పాటు, ఆడ్తిదారులు, పత్తి కొనుగోలుదారుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి మార్కెట్ కమిటీకి సహకరించాలని కోరారు.

ఆరుతడి పంటల మీద రైతులకు అవగాహన

జూలపల్లి, ప్రభాతవార్త: మండలంలోని జూలపల్లి, నాగులపల్లి, బాలరాజుపల్లి గ్రామాలలో పంట మార్పిడి మీద అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వినోద్ కేతి



బచావో అభియాన్ మీద మాట్లాడుతూ సాగు భూముల్లో భూసార పరిరక్షణకు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి నేల ఆరోగ్యం కోసం పశువుల పేడ,పచ్చిరొట్ట ఎరువులు వేయాలని,అదే విధంగా పంట వ్యర్థాలను కాల్చకుండా పంట ఆవశేషాలను నెలలో కలియదున్నడం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం పెరిగి నేల సారవంతం అవుతుందని తెలియ జేశారు.యాసంగి సీజను కి ఎల్ నినో ప్రభావం వలన వచ్చే నీటి ఎద్దడిని తట్టుకునేందుకు వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు సాగు చేసుకో వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎఈఓ లు జి. కిరణ్మయి,టి. రాకేష్,జి .రాజేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి మార్కెట్ చైర్మన్‌గా పద్మాకర్ రెడ్డి?



చొప్పదండి,ప్రభాతవార్త: నియోజకవర్గంలో ప్రతి ష్టాత్మకమైన అత్యున్నత పదవి చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ నామినేటెడ్ పదవిని మాజీ మార్కెట్ చైర్మన్, మాజీ సింగిల్ విండో చైర్మన్, సీనియర్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డికి చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దాదాపు ఖాయం అయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి పోటి తీవ్రతరమై ఎవరికి ఇవ్వాలి తెలియని సందిగ్ధావస్థలో ఉన్నప్పటికీ రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలో రాజకీయ చతురత కలిగిన, ఎన్నికల్లో అపారమైన అనుభవం ఉన్న నాయకుడికి ఇవ్వాలని ఉన్నత నాయకత్వం ఆశించినప్పటికీ స్థానిక నాయకులు వ్యవహరించిన తీరు నేపథ్యంలో నిర్ణయాన్ని మార్చు కున్నట్లు తెలిసింది. మరో ప్రక్క జనరల్ స్థానం కావడంతో జనరల్ అభ్యర్థికి ఇవ్వాలన్న ఒత్తిడి కూడా ఎక్కువ కావడంతో పార్టీలో సీనియర్ నాయకులైన, సౌమ్యులు, కార్యకర్తలతో కలివిడిగా ఉండే చొప్పదండి పట్టణానికి చెందిన కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పేరును నిర్ణయించి చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నిర్ణయిస్తూ అధిష్టానానికి పంపినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమ కాలంలో అత్యంత చురకైన పాత్ర పోషించడమే కాకుండా, ఉద్యమంలో అనునిత్యం పాల్గొని తనకంటూ ఒక స్థానం నిలబెట్టు కోవడం, అలాగే గతంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ గా, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా పదవులను విజయ వంతంగా నిర్వహించడం తోపాటు ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పాటు చేసుకున్న కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు ప్రతిపక్షంలో ఉండి అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి వ్యతిరే కంగా అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు కాకుండా తన వాయిస్ ను బలంగా వినిపించారు. ఈ పరిస్థితుల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు దగ్గరగా ఉంటూ వారి కార్యక్రమాల్లో అను నిత్యం చురుకుగా వ్యవహరించిన నేపథ్యంలో పద్మాకర్ రెడ్డి పేరును చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వినికిడి. ఒకసారి ఇప్పటికే చైర్మన్ గా పనిచేసిన అనుభవంతో మరోసారి మార్కెట్ చైర్మన్ పదవిని కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి దక్కించుకోనున్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికే విహారయాత్ర

భవిష్యత్తులో అవగాహన పెంపొందుతుంది
చొప్పదండి సిద్ధార్థ స్కూల్ విద్యార్థుల విజ్ఞాన, విహార యాత్ర
సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి



చొప్పదండి,ప్రభాతవార్త: విజ్ఞాన,విహార యాత్రలో భాగంగా బుధవారం చొప్పదండి సమీపంలోనున్న పోలీస్ స్టేషన్, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ మొద లైన కార్యాలయాలను సిద్ధార్థ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు సందర్శిం చారు. విద్యార్థులు ఆయా అధికారులకు వినమ్రంగా నమస్కరించి వివిధ ప్రశ్నలు అడిగి ఎన్నో ఆసక్తికరమైన విజ్ఞాన విషయాలను తెలుసుకున్నారు. ఇలా వారిని కలుసుకొని విషయాలను తెలుసుకోవడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని విద్యార్థులు ఆయా కార్యాలయాల్లోని విధులు నిర్వహిస్తున్న చొప్పదండి ఎస్ఐ రాజ్ కుమార్, ఏఎస్ఐ సమ్మయ్య, యూనియన్ బ్యాంక్ మేనేజర్ గోపు సత్యనారాయణ, మహేశ్, కట్ట శ్రీనివాస్, పోస్ట్ ఆఫీస్ ఎస్ పి ఎం అరుణ్ కుమార్ పూర్తి వివరాలు వెల్లడిం చారు. ఈ సందర్భాన్ని పుర స్కరించుకొని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విజ్ఞానం అనేది కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కారాదని, వివిధ ప్రాంతాలకు వెళ్లి ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవడం వల్ల ఎన్నో విషయాలు విపులంగా అర్థమవుతాయని తద్వారా భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు వివిధ కార్యాలయాలను దర్శించినప్పుడు ఇక్కడి పరిస్థి తులు ఎలా ఉంటాయో ప్రత్యక్షంగా చూపించే తెలియజేయడం జరిగింద న్నారు. పాఠ్యాంశాలను బోధించడంతో పాటు, సమకాలీన విషయాంశాలను నేర్పడంలో తమ విద్యాసంస్థలు ముందుంటాయని తెలియజేశారు. ఈ విజ్ఞాన, విహారయాత్రలో స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యారు లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు 100 రోజుల ప్రత్యేక కార్యాచర

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి కలెక్టర్ కోయ శ్రీహర్ష

జూలపల్లి,ప్రభాతవార్త: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందిం చడంతో పాటు భాషా నైపుణ్యాలు, రాత సామర్థ్యాలు,గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని స్పష్టం చేశారు.ఈ మేరకు బుధవారం జూలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం, ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధన అందించాలని తెలిపారు.తెలుగు,ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో నిర్వహిస్తున్న రెమిడియేషన్ తరగతులను సమర్థవంతంగా నిర్వహించాలని, వాటి పురోగతిని మండల విద్యాధికారులు, ప్రధానోపా ధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.విద్యార్థుల్లో వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం వంటి నాలుగు ప్రధాన భాషా నైపుణ్యాల ను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.విద్యార్థులు నేర్చుకున్న అంశాలను తమ మాటల్లో వివరించేలా, స్వతంత్రంగా ఆలోచించి సృజనాత్మకంగా రాసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. గణితంలో ప్రాథమిక నైపుణ్యాల సాధనకు ప్రాధాన్య తగణితంలో కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం అనే నాలుగు ప్రాథమిక ప్రక్రియల్లో ప్రతి విద్యార్థి పూర్తి స్థాయి నైపుణ్యం సాధించేలా బోధన చేపట్టాలని కలెక్టర్ సూచించారు. తరగతుల వారీగా విద్యార్థుల ప్రగతిని అంచనా వేస్తూ, ఆశించిన ఫలితాలు సాధించని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉఏ ధ్యా యులకు సూచించారు.ఏ ఎక్స్ ఎల్ ఎ ఐ, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలపై పర్యవేక్ష ణఏ ఎక్స్ ఎల్ ఎ ఐ కార్యక్రమంలో విద్యార్థుల నమోదు ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు డిజిటల్ అభ్యసన విధానంలో వారు సాధిస్తున్న పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు.ెంమిడియేషన్, ఏ ఎక్స్ ఎల్ ఏఐ, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూ డదని స్పష్టం చేశారు.ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం లో జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన స్ఫూర్తితో ఉన్నత తరగతుల్లోనూ విద్యార్థులు మెరుగైన అభ్యసన ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అదేవిధంగా పరాక్ పరీక్షకు సంబంధించి ఉపాధ్యాయులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానాలపై మార్గనిర్దేశం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచు కుని ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త





మొక్కజొన్న విత్తనాల పంపిణీ ప్రారంభం

చొప్పదండి,ప్రభాతవార్త:

జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ పథకం కింద చొప్పదండి మండలంలోని చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులకు 50 శాతం రాయితీపై హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రియదర్శిని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాల యానికి చెందిన డి హెచ్ ఎం 206 హైబ్రిడ్ మొక్కజొన్న రకం విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందజేయడం జరిగింది. ఒక్కో 4 కిలోల విత్తన బ్యాగు ధరలో రైతు వాటాగా రూ.360 చెల్లించాల్సి ఉండగా, ఒక్కో ఎకరానికి 8 కిలోల విత్తనాల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుంది. ఒక రైతుకు గరిష్టంగా 2.5 ఎకరాల వరకు మాత్రమే విత్తనాలు అందజేయడం జరుగుతుంది. చొప్పదండి మండలానికి మొత్తం 59.5 ఎకరాల విస్తీర్ణానికి సరిపడా 119 బ్యాగుల విత్తనాలు కేటాయిం చగా, ఒక్కో బ్యాగు 4 కిలోల చొప్పున మొత్తం 476 కిలోల విత్తనాలను బుధవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గొర్ల అంజిత్ కుమార్, సింగిల్ విండో తిరుపతిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు సంపత్ కుమార్, రమ్య, జ్యోత్స్న, యోగేశ్వర్, కవిత, భావన మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు తాటిపల్లి గురుకుల విద్యార్థి ఎంపిక

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలంలోని తాటిపల్లి బాలికల గురు కుల పాఠశాలకు చెందిన విద్యార్థి శ్రీనిధి రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ఇటీవల జిల్లా కేంద్రమైన జగిత్యాలలో జరిగిన అండర్ 19 కరాటే పోటీలలో పాఠశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి శ్రీనిధి పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 5 నుండి 7 వరకు ఖమ్మంలో జరగ నున్న రాష్ట్రస్థాయి కళాశాలల అండర్ 19 కరాటే పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వివరించారు, ఈ సందర్భంగా, విద్యార్థి శ్రీనిధి ని ప్రిన్సిపాల్ తో పాటు పిఈటి అభినందించారు,

రైతులకు ఆరుతడి పంటలకు విత్తనాలు సిద్ధం

మల్యాల, ప్రభాతవార్త: రాబోయే కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి మళ్లించాలని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ కోరారు, మండలంలోని బలవంతపూర్ లో బుధవారం ఎల్ ని నో ప్రభావం వల్ల రైతులు ప్రత్యామ్నాయంగా ఆరు తడి పంటలను వేసుకోవాలని అవగాహన కల్పించారు, యాసంగిలో ఆరుతడి పంటలైన మొక్కజొన్న పెసర మినుములు శనిగలు నూనె గింజలు పొద్దు తిరుగుడు వేరుశనగ పంటలను వేసేందుకు దృష్టి సారించాలని, కావలసిన రైతులు తమ పట్టా పాశం పుస్తకం ఆధార్ కార్డుతో సంప్రదించాలని ఆయన కోరారు, అంతేకాకుండా ఉద్యమన శాఖ పరిధిలో ఆయిల్ ఫామ్ పంటలు, కూరగాయలు పండించి అధిక లాభాలతో ఆదాయం పొందాలని హెచ్ఈఓ అనిల్ కోరారు, కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, జిపిఓ లక్ష్మణ్, పంచాయతి కార్యదర్శి కవిత, ఏఈఓ శ్రీనివాస్, నీటిపారుదల శ్రీకాంత్ పాల్గొన్నారు,

చొప్పదండి సబ్ పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవా కేంద్రం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి ప్రజలకు ఆధార్ సేవలను మరింత చేరువ చేయాలని ఉద్దేశంతో చొప్పదండి సబ్బు పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని సబ్ పోస్ట్ మాస్టర్ నవీన్ తెలిపారు. నీ కేంద్రం ద్వారా ప్రజలకు ఆధార్ కొత్త నమోదు, ఆధార్ లో పేరు, చిరునామా, మొబైల్ నెంబర్ తదితర వివరాలు, సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపా రు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆధార్ కు సంబంధించిన సేవలను పొందాలని సూచించారు.

ఐక్యత యూత్ ఔదార్యం... విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ.

. చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని ప్రాథమిక. ఉన్నత పాఠశాలల విద్యార్థుల పట్ల ఔదార్యాన్ని చాటుకుంటూ, లింగంపేట ఐక్యత యూత్ సభ్యులు విద్యార్థులకు 50 వేల విలువ క్రీడా దుస్తులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉమారాణి , సంజీవ్ యూత్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధనోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, వారిలో ఐక్యత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఐక్యత యూత్ చేసిన ఈ సేవా కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల



విద్యార్థుల అభివృద్ధిని ఆకాంక్షి స్తూ, సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి విద్యార్థులకు క్రీడా దుస్తులను అందించిన ఐక్యత యూత్ సేవలను కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ గ్రామ అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి ఐక్యత యూత్ మరింత కృషి చేయాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేట్లకు ప్రత్యేక శిక్ష

ఉపాధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం.. 25 పశువుల నీటి తొట్టెల ఏర్పాటుకు ప్రతిపాదనలు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 'వీబి జి రామ్ జి' పథకం కింద మేట్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీలందరికీ సరిపడా పనులు కల్పించడంతో పాటు గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయడమే లక్ష్యమన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 46 మంది మేట్లు శిక్షణలో పాల్గొన్నారు. ఫాం పాండ్లు, బోరువెల్ రీఛార్జ్, ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, హార్టికల్చర్ పనులు, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలకు సంబంధించి అవగాహన కల్పించారు.మూగజీవాల తాగునీటి



అవసరాలను తీర్చేందుకు మండలంలో 25 పశువుల నీటి తొట్టెల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీడీవో తెలిపారు. ఫాం పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని భూగర్భ జలాలను పెంచుకోవడంతో పాటు చేపల పెంపకం, కూరగాయల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చన్నారు.అర్హులైన రైతులు పశువుల షెడ్లు, ప్రజలు వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణాల కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మేట్లు శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామాల్లో అమలు చేస్తూ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీవో మల్లయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు ఆర్. వెంకటయ్య, పి. కనకరాజు, ఈసీ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, 46 మంది మేట్లు పాల్గొన్నారు.

వైన్స్ షాపుల్లో అదనపు వసూళ్లు..

ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండలంలోని వైన్స్ షాపుల్లో మద్యం బాటిళ్లపై నిర్ణీత ధర కంటే అదనంగా రూ.10 వసూలు చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. మద్యం కొనుగోలు చేసే వినియోగదారుల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో వినియోగదారులంతా సంఘటితమయ్యేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.ఇందులో భాగంగా మండలంలోని ప్రతి గ్రామం నుంచి సభ్యులను ఎంపిక చేసి గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలకు అతీతంగా మద్యం వినియోగదారుల సంఘాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ఇతర మండలాల సభ్యులను కలుపుకొని విస్తృతస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది.సామాన్యులపై అదనపు భారంరోజువారీ కూలీలు, రైతులు, వృద్ధులు సైతం మద్యం కొనుగోలు సమయంలో అదనంగా డబ్బులు చెల్లించాల్సి రావడంతో సామాన్యులపై ఆర్థిక భారం పడుతోందని పలువురు పేర్కొంటున్నారు. ఈ అదనపు వసూళ్ల ద్వారా కోనరావుపేట మండలంలో నెలకు రూ.కోటి నుంచి రూ.రెండు కోట్ల వరకు ఆదాయం సమకూరుతోందనే ప్రచారం స్థానికంగా వినిపిస్తున్నప్పటికీ, దీనిపై ఎలాంటి అధికారిక నిర్ధారణ లేదు.ఎక్సైజ్ శాఖ



స్పందించేదెప్పుడు?వైన్స్ షాపుల్లో అదనపు వసూళ్లపై గతంలోనే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన స్పందన లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. వైన్స్ యజమానులు, అధికారుల వ్యవహారశైలిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఓ మాజీ ప్రజాప్రతినిధి ప్రోత్సాహంతోనే ఈ వ్యవహారం కొనసాగుతోందనే ఆరోపణలు సైతం స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు అధికారికంగా ధ్రువీకరణ లేదు.ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి వైన్స్ షాపుల్లో ధరల పట్టికలను తనిఖీ చేయాలని, నిర్ణీత ధర కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.వినియోగదారుల సంఘం ఏర్పాటు కార్యరూపం దాల్చితే మండలంలో ఈ వ్యవహారం మరింత చర్చనీయాంశంగా మారే అవకాశం ఉంది.

జన సురక్ష పథకాలపై అవగాహన

ప్రభాతవార్త కోనరావుపేట

ఆర్థిక సమ్మిళిత సాధికారతలో భాగంగా జన సురక్ష పథకాల అమలుపై అవగాహన కల్పించేందుకు కోనరావుపేట గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ బ్యాంకు మేనేజర్ యాదగిరి మాట్లాడుతూ..ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (శిలీశీతీ), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (శిలీరిరితీ), అటల్ పెన్షన్ యోజన (తిశి) పథకాలతో పాటు కేవైసీ, రీకేవైసీ, ఆధార్ సీడింగ్, నామినీ నమోదు తదితర బ్యాంకింగ్ సేవలపై గ్రామ ప్రజలకు వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించి, ఇప్పటివరకు ఈ పథకాలలో చేరని అర్హులైన వారికి అక్కడికక్కడే నమోదు ప్రక్రియ



చేపట్టారు.ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు బీమా, పెన్షన్ పథకాలలో చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, బ్యాంకు సిబ్బంది, యూనియన్ బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్ (బీసీ) ఆదర్శ్, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు అభిషేక్, వంశీ, శ్రీకాంత్, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాజన్నకు రూ.5 లక్షల విలువైన వెండి కానుక

వేములవాడ ప్రభాత వార్త:



శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి వరంగల్‌కు చెందిన తనుగుల రత్నాకర్-అన్నపూర్ణ దంపతులు తమ కుమారుడు జయంత్ పేరిట సుమారు 2 కిలోల బరువైన వెండి గంప, బిందె, ప్లేట్‌ను కానుకగా సమర్పించారు. వీటి విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ వెండి కానుకలను ఆలయ ఈవో రమాదేవికి అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ప్రతాప నవీన్ కుమార్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిప్పాపురం గోశాలను పరిశీలించిన ఆలయ డీఈఓ ప్రతాప నవీన్ కుమార్..

వేములవాడ ప్రభాత వార్త:

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన తిప్పాపురం గోశాలను ఆలయ డీఈఓ ప్రతాప నవీన్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న పచ్చిగడ్డి, ఎండుగడ్డి, తాగునీరు, వైద్య సంరక్షణ తదితర వసతులను తనిఖీ చేశారు. గోశాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షి ంచి, పనులను నాణ్యతతో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గోశాల పరిశుభ్రత, గోవుల సంరక్షణలో నిరక్ష్యం వహించవద్దని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఈ రామ్ కిషన్ రావు, సీనియర్ అసిస్టెంట్ పవన్, ప్లంబర్ కమలాకర్, గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

వేములవాడ వార్త

స్తంభం పల్లి బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం



బోయిన్ పల్లి ప్రభాత వార్త

స్తంభం పెళ్లి గ్రామ పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో స్తంభం పెళ్లి బ్రిడ్జి వద్ద సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ బొంగాని ఆశోక్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి శాసన సభ్యులు సభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో సి సి నిర్మాణానికి వి బి రామ్ జీ పథకం కింద 20 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుల ను సన్మానించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కిషన్ రెడ్డి



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని కోరెం గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు చెన్నాడి జగన్మోహన్ రావు ఇటీవల రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులుగా నియామకం అయిన సందర్భంగా వారిని కలసి బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఫ్యాక్స్ చైర్మన్ కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ప్రభుత్వ విప్ పరామర్శ

చందుర్తి : ప్రభాతవా చందుర్తి



మండలం మల్యాల గ్రామ మాజీ ఉపసర్పంచ్ నేదూరి అభిలాష్ తండ్రి నేదూరి ఎల్లయ్య ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చతుర్వేద పరీక్షల్లో వేములవాడ వేద పాఠశాల విద్యార్థుల ప్రతిభ.



.వేములవాడ ప్రభాత వార్త:

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలోని వేద పాఠశాల విద్యార్థులు తెలంగాణ ప్రాంతీయ చతుర్వేద పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జయపత్రికలు సాధించారు. సామవేద పూర్వభాగం పరీక్షల్లో మునుగోటి షణ్ముఖ శర్మ, కొంజర్ల లక్ష్మీనరసింహ శర్మ ఉత్తమ శ్రేణిలో రజత పతకాలు సాధించగా, అన్నవరపు సత్యనారాయణ శాస్త్రి, రేవూరి షణ్ముఖ శర్మ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులకు శిక్షణ అందించిన గురువు బ్రహ్మశ్రీ పాలకోడేటి జయరామ శర్మకు ఉత్తమ అధ్యాపక సన్మానం లభించింది. ఈ సందర్భంగా ఏఈఓ నాగుల మహేష్, సీనియర్ అసిస్టెంట్ సూగురు సురేష్ విద్యార్థులు, గురువును సత్కరించి పురస్కారాలు అందజేశారు.

మంథనిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

తొలి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

మంథని ప్రభాతవార్త

: మంథని మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ బుధవారం శ్రీకారం చుట్టారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో డిఎంఎఫ్టి నిధులతో రూ.90 లక్షలతో కన్యకాపరమేశ్వరి దేవాలయం నుంచి ప్రణవి కాలేజ్ వరకు నూతన రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ పనుల ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కలగడంతో పాటు మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది.మంథని మున్సిపాలిటీలో తొలి ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం చేసారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంథని మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో మొట్టమొదట నిర్మాణం పూర్తిచేసుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమం చేపట్టారు.



లబ్ధిదారులైన బోనగిరి అనూష హరీష్ దంపతులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారమవుతోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం రేషన్ షాప్ డీలర్ బండారి జ్యోతి రేషన్ షాపులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ , పాలకవర్గ సభ్యులు జంబోజు శ్రీమతి , ఎల్లెంకి వంశీధర్, లైసెట్టి రజిత ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో నాయకులు జంబోజు సమ్మయ్య , లైశెట్టి రాజు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకుస్ , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అరుతడి పంటల సాగుతో అధిక లాభాలు సాధించవచ్చు

వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్

రామగిరి ప్రభాతవార్త

రైతులు అరుతడి పంటల సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని రామగిరి మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ అన్నారు. మండలంలోనిబేగంపేట గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం రైతులకు ఆరుతడి పంటల సాగు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి, విద్యుత్ తక్కువ వచ్చే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటలు ఆరుతడి పంటలు అయినా పెసల్లు, నువ్వులు, మినుములు, కుసుమలు వంటి పంటలు సాగు చేయాలని



సూచించారు. అలాగే రైతులకు ఆయిల్ ఫామ్ సాగు గురించి తెలియజేస్తూ ఆయిల్ ఫామ్ లో వస్తున్న సబ్సిడీ ల గురించి వివరించారు. రైతులు సంఘటితంగా మారి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ స్థాపించడం ద్వారా ప్రభుత్వం నుండి 20 లక్షల వరకు కూడా సబ్సిడీ పొందే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంథని చంటి ఏఈఓ రమేష్ , రైతులు పాల్గొన్నారు.

కండక్టర్ ప్రవళిక మృతికి నిరసనగా మంథని డిపోలో నల్లబ్యాడ్జీలతో నిరస

మంథని రూరల్ ప్రభాతవార్త

:మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక మృతికి నిరసనగా బుధవారం మంథని డిపోలో ఆర్టీసీ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రయాణికురాలు జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడిన ప్రవళిక గత పది రోజులుగా హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ విషాద ఘటన పట్ల మంథని డిపో సిబ్బంది దిగ్భ్రాంతి, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ యూ డిపో కార్యదర్శి గంధం రమేష్ ఆధ్వర్యంలో మొదటి డ్యూటీ నుండి సిబ్బంది నల్లబ్యాడ్జీలతో విధులు నిర్వహిస్తూ నిరసన తెలిపారు. నిత్యం వేలాది మంది ప్రయాణికులతో మమేకమవుతూ, ఎండనకా వాననకా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ కండక్టర్లపై దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసేవలో



నిమగ్నమైన ఉద్యోగుల ప్రాణాలకే రక్షణ లేకపోవడం బాధాకరమన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రవళిక మృతికి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులకు తగిన భద్రత కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో డిపో సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్ ఎల్ సి సమక్షంలో జరిగిన అగ్రిమెంట్ ఒప్పందాలను వెంటనే సర్కులర్ జారీ చేయాలి

ఏఐటియుసి ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ముట్టడి

రామగిరి ప్రభాతవార్త

ఆర్ ఎల్ సి సమక్షంలో జరిగిన అగ్రిమెంట్ ఒప్పందాలను వెంటనే సర్కులర్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్ జి త్రీ జి ఎం కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై వి రావు, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బండరీ క్రాంతి , బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సి రెడ్డి , అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డిటి రావు, బ్రాంచ్ ఆర్గనైజషన్ సెక్రటరీ రంజిత్ , ట్రెసరర్ వెంకటస్వామి, మీడియా ఇంచార్జి పరిపూర్ణా చారీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైవి రావుమాట్లాడుతూ ఆర్ ఎల్ సి సమక్షంలో జరిగిన అగ్రిమెంట్ ఒప్పందాలకు వెంటనే సర్కులర్ జారీ చేయాలని,మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి పాత పద్ధతి లో అన్ఫిట్ చేయాలని,మెడికల్ అన్ఫిట్ అయిన డిపెండెంట్ వారసులకు మెడికల్



ఫిట్ అయి ఉన్నవారికి వెంటనే సింగరేణి ఉద్యోగాలు ఇవ్వాలని,ప్రభుత్వం నుండి రావాల్సిన 59 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలనీ,స్వంతింటి పథకం వెంటనే అమలు చేయాలని,మెషినరీ కి సంబంధించిన స్పేర్ పార్ట్స్ వెంటనే తెప్పించాలని, తదితర డిమాండ్లు వెంటనే అమలు చేయాలని కోరుతూ జిఎం కార్యాలయం ముట్టడించి అనంతరం జిఎం కార్యాలయంలో ఎస్ ఓ టు జి ఎం కు వినతిపత్రంఅందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐట్ పిట్ సెక్రటరీ గంగాధర్, ఓ సి వన్ అసిస్టెంట్ సెక్రటరీ నక్క రమేష్,, సిహెచ్పి పిట్ సెక్రటరీ గంధం శ్రీనివాస్ , ఓసిపి టు పిట్ సెక్రటరీ ఎం. సురేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చొరవతో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలే లక్ష్యం

మచ్చుపేట గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్

సింగరేణి ఆధ్వర్యంలో 22 మందికి వెల్డింగ్‌లో శిక్షణ, ఉపాధి

ముత్తారం, ప్రభాతవార్త:

మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో మచ్చుపేట గ్రామ యువతకు ఉద్యోగ అవకాశాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు చూపాలనే ఉద్దేశంతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా సింగరేణి ఆర్జీ 1 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా మచ్చుపేట గ్రామపంచాయతీ పరిధికి చెందిన 22 మంది అభ్యర్థులకు ఎన్ ఎ సి సెంటర్‌లో వెల్డింగ్ కోర్సులో శిక్షణ



అందించి, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టారు. గ్రామ యువతకు ఈ అవకాశం అందించడంలో సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రాధాన్యమని, అందుబాటులోకి వస్తున్న శిక్షణ, ఉద్యోగ అవకాశాలను వినియోగించుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన మంత్రి శ్రీధర్‌బాబు, సింగరేణి ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్, సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దంతుల రాకేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మంథని వార్త



అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీల ఏర్పాటు

నవంబర్ 22న పెద్దపల్లిలో 50 ఏళ్ల స్వర్ణోత్సవ సదస్సు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని గ్రామ గ్రామాన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నిర్మాణం చేపడుతున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యులు కాసిపేట పోచయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 2211 2026 రోజున పెద్దపల్లి జిల్లాలో జరిగే ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాల స్వర్ణోత్సవ సంకల్ప సదస్సుకు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని కమిటీ బాధ్యులు పిలుపునిచ్చారు.మంథని మండలంలోని దళితులు, ఎస్ఎస్సి , ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అన్ని కులాల ప్రజలను కలుపుకొని నూతన గ్రామ కమిటీలను, మండల యువ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో పనిచేస్తుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో యువతను చైతన్యవంతం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. స్వర్ణోత్సవ సదస్సును విజయవంతం చేయడానికి మంథని మండలం నుండి పెద్ద సంఖ్యలో యువకులు, ప్రజలు హాజరు కావాలని ఆహ్వాన కమిటీ సభ్యులు తోకల మల్లేష్ కన్నూరి బాపు వడ్లూరి ఈశ్వర చారి కాసిపేట సాంబయ్యలు కోరారు.

ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు



మంథని ప్రభాతవార్త:

ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, జబ్బు వచ్చాక ఆస్పత్రి చుట్టూ తిరిగేకంటే, రాకముందే నడకతో అడ్డుకోవడం తెలివైన పని అని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. సన్ రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం మంథని ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు ప్రజల నుండి భారీ స్పందన లభించింది. ఈ క్యాంప్ ను వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో కూడా షుగర్, బీపీ, ఒబేసిటీ పెరుగుతోందని, దీనికి ప్రధాన కారణం నడక లేకపోవడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. సన్ రైస్ హాస్పిటల్ వైద్యులు క్యాంప్ లో షుగర్, బీపీ, గుండె, సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. డయాబెటిక్ స్క్రీనింగ్ లో డాక్టర్ రామని, క్యాంప్ మేనేజర్ కొత్తూరు రాజేందర్, కోఆర్డినేటర్ క్యాతం సతీష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తిరుపతి, వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, కోశాధికారి తగరం రాజు, ముఖ్య సలహాదారులు కొమురోజు శ్రీనివాస్, కర్రు శ్రీనివాస్, రావికంటి మనోహర్, మంథని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు చంద్రమోహన్, చిట్టిమల్ల సంతోష్, దొరగొర్ల రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కావాలనే కక్ష సాధింపు చర్య

చందుర్తి : ప్రభాతవార్త

కావాలనే తనపై కొంతమంది గ్రామస్తులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని జోగాపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు సతీష్ అన్నారు. తనకు జరిగిన అన్యాయాన్ని చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులో పేర్కొన్నారు. తను గ్రామంలో ఆర్ఎంపీ వైద్యునిగా కొనసాగుతుండగా కొంతమంది గిట్టని వారు తనను గ్రామం నుంచి సాగనంపేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. ఇప్పటికైనా తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

అదనపు కోర్టుకు ప్రభుత్వ భవనం కేటాయించాలి

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురికి మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నిర్వహణకు ప్రభుత్వ భవనాన్ని కేటాయించాలని ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ను కోరారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మంత్రిని కలిసి అదనపు కోర్టు మంజూరుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు కానున్న కోర్టుకు తగిన భవనంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏజీపీ ఇమ్మడి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బందెల రమేష్, ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, ఉపాధ్యక్షుడు మామిడాల శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు రౌతు రాజేష్, అలుక వినోద్ కుమార్, న్యాయవాదులు కస్తూరి శరత్ కుమార్, చిలువేరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

పట్టా భూముల పేరుతో అక్రమ తవ్వకాలు చేసినా

ఉపేక్షి ంచేది లేదు: తహసీల్దార్ ఎం.డి. మజీద్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని గొల్లపల్లి తహసీల్దార్ ఎం.డి. మజీద్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని గుట్టల నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు చేపడుతున్నారు.మండల కేంద్రంలోని భీముని గుట్ట వద్ద శుక్రవారం రాత్రి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లతో పాటు ప్రొక్లెయినర్‌ను అధికారులు సీజ్ చేసి జరిమానా విధించిన విషయం విదితమేతాజాగా మంగళవారం రాత్రి అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు అందిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లు, ఒక జేసీబీని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తహసీల్దార్ ఎం.డి. మజీద్ తెలిపారు.మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ సిబ్బంది నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పట్టా భూముల పేరుతో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు, రవాణా చేపట్టినా ఉపేక్షి ంచేది లేదని స్పష్టం చేశారు. అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడే వాహన యజమానులు, నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అర్హులైన పేదింటి ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం

కల్యాణలక్షి ్మ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్

.వెల్గటూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారము కల్యాణలక్షి ్మ, షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలు తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణలక్షి ్మ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల హామీ ఇచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ వారి సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గానికి సుమారు 2,000 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని, పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని మద్దతు ధర పొందాలి

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులకు ధాన్యం విక్రయించేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ నాయకులు గోగూరి నరసింహారెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, ఎలుక రాజు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి ఆది, సోమవారాల్లోనే జరుపుకోవాలి.

. ఉరుమడ్ల కిరణ్ శర్మ

తిమ్మాపూర్,నవంబర్3:



దీపావళి పండుగను ఆది, సోమవారాల్లోనే జరుపుకోవాలని దీప ధూప నైవేద్య తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు కలకుంట్ల శేషాచార్యులు, ప్రముఖ పండితులు వూరుమడ్ల కిరణ్ శర్మ అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మవద్దని ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8న ఆదివారం భోగి పండుగ అలాగే ఉదయం 4గంటలకు మంగళహారతులు, ధనలక్షి ్మ పూజలు జరుపుకోవాలని, ఈ నెల 9న సోమవారం కేదారేశ్వర వ్రతం, దీపావళి పండుగ చేసుకోవాలన్నారు. అలాగే ఈ సంవత్సరం కొత్త నోములు చేసుకోవద్దన్నారు.

సైబర్ మోసాల పట్ల రైతులు జాగ్రత్తమండల వ్యవసాయ శాఖ హెచ్చరిక

చిగురుమామిడి, ప్రభాత వార్త

:సైబర్ మోసాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ పథకాల ద్వారా డబ్బులు జమ చేస్తామని చెప్పి వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్, ఎస్ ఎం ఎస్ లు, వాట్సాప్ మెసేజ్‌లను నమ్మవద్దు అని చిగురుమామిడి మండల వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ నంబర్, ఓటీపీ, ఏటీఎం పిన్, యూ పి ఐ పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఎవరికీ తెలియజేయవద్దని అంటున్నారు.ఒకవేళ గుర్తు తెలియని వ్యక్తులు పంపించే సోషల్ మీడియా ద్వారా లింకులను క్లిక్ చేయవద్దని తెలియజేస్తున్నారు. రైతుల పేరుతో డబ్బులు జమ చేయడానికి ఎవరైనా ఫోన్ చేసి వివరాలు అడిగితే అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే మీ గ్రామ వ్యవసాయ అధికారిని లేదా సంబంధిత అధికారులతో బాటుగా పోలీస్ శాఖను సంప్రదించాలని వ్యవసాయ అధికారులు కోరుతున్నారు.రైతులారా, మీ కష్టార్జిత డబ్బును సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా కాపాడుకోండి.మీ భద్రతే మా బాధ్యత సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండండి అంటూ చిగురుమామిడి మండల వ్యవసాయ శాఖ అధికారి, వివిధ రెవిన్యూ గ్రామాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు కోరుతున్నారు.

ప్రవళిక కు ఘన నివాళులు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బస్ స్టేషన్ ఆవరణలో, మణుగూరు డిపోకి చెందిన కండక్టర్ ప్రవళిక ఆకస్మిక మరణం పట్ల కరీంనగర్ రీజినల్ మేనేజర్ రాజు,ప్రవళిక చిత్రపటానికి పుష్పగుచ్ఛంతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లేశం, పర్సనల్ ఆఫీసర్ సంపత్ కుమార్,అకౌంట్ ఆఫీసర్ రవికుమార్,మరియు సూపర్వైజర్లు,ఈడి కార్యాలయ సిబ్బంది,ఆర్ ఎం కార్యాలయ సిబ్బంది పాల్గొని ప్రవళికకు ఘన నివాళులు అర్పించి రెండు నిమిషాల పాటు మోనం పాటించారు.



అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ,అన్నప్రాసన

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్షి ్మ కమిటీ మరియు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సర్పంచ్ నక్క రాజవ్వ పాల్గొని మాట్లాడుతూ పిల్లలను ప్రతినెల 1వ తేదీ నుండి 5వ తేదీ లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రానికి తీసుకువచ్చి పిల్లల బరువు చేపియాలని చెప్పారు. అదేవిధంగా పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించడం ద్వారా పిల్లల్లో మానసిక శారీరక మేధాశక్తి అభివృద్ధి చెందుతుందనీ ఆటపాటలతో పిల్లలకు చదువు నేర్పడం జరుగుతుందని అంగన్వాడి కేంద్రంలో పిల్లలు గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ఉప సర్పంచ్ జంగ లావణ్య మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు బాలామృతం పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సరిత, కరుణశ్రీ ,మంజుల ,ఆయా లక్షి ్మ, ఆశ వర్కర్ సత్తవ్వ, గర్భిణీలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా భోజేందర్ రెడ్డి

రోడ్డు ప్రమాద బాధితురాలికి పరామర్శ.. రూ.5 వేల ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త



: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెనుగుమట్ల గ్రామానికి చెందిన ఓడ్నాల అమృతను ప్రముఖ సామాజిక సేవకుడు ఎడమల భోజేందర్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.వెనుగుమట్ల గ్రామానికి చెందిన అమృత మూడు రోజుల క్రితం జగిత్యాల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న భోజేందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5 వేల నగదును అందజేశారు. ఆపద సమయంలో స్పందించి ఆర్థిక సహాయం అందించిన భోజేందర్ రెడ్డికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్రావుపేట గ్రామ ఉపసర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి ఎల్లేటి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

డంపింగ్ యార్డు, పశువుల సంతకు స్థలం కేటాయించాలని వినతి

గొల్లపల్లి, ప్రభాతవార్త



:మండల కేంద్రంలో డంపింగ్ యార్డుతో పాటు పశువుల సంత నిర్వహణకు అనువైన స్థలం కేటాయించాలని కోరుతూ గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ ఎండి మజీద్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో డంపింగ్ యార్డుకు ప్రత్యేక స్థలం లేకపోవడంతో చెత్త నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా గతంలో గొల్లపల్లిలో పశువుల సంత నిర్వహించేవారని, అయితే కొన్ని సంవత్సరాలుగా సంత నిలిచిపోయిందని సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి పేర్కొన్నారు.గ్రామ ప్రజలు, పశుపోషకుల సౌకర్యార్థం పశువుల సంతను తిరిగి పునరుద్ధరించేందుకు మండల కేంద్రంలో అనువైన స్థలాన్ని కేటాయించాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్,యువ నాయకులు కోమల్ల జలంధర్, దావుల రాకేష్, ఎనగందుల రమేష్, కత్తెర్ల హరీష్, మద్దూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు

కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి: ఎస్పీ అశోక్ కుమార్.. మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





మల్లాపూర్, ప్రభాతవార్త: కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, స్టేషన్ రికార్డులు, కేసు డైరీలు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని సూచించారు. బీట్ వ్యవస్థ, రాత్రి గస్తీని పటిష్టం చేయాలని, పాత నేరస్తులు, రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై గ్రామాలు, విద్యాసంస్థల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని, మైనర్ల వాహన వినియోగం, ప్రమాదకర డ్రైవింగ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఈ తనిఖీలో మెట్‌పల్లి సీఐ సురేష్ బాబు, ఎస్ఐ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు దళాలకు ధాన్యం విక్రయించి మోసపోవద్దు..

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త : రైతులు దళాలకు ధాన్యం విక్రయించి వారి చేతుల్లో మోసపోవద్దని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూరు సొసైటీ ఆధ్వర్యంలో ముంజంపల్లి, మానకొండూర్, సదాశివపల్లి , జగ్గయ్యపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానకొండూర్, సదాశివపల్లి లో (పీఏసీఎస్), జగ్గయ్యపల్లిలో (హాకా) ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముంజంపల్లి సర్పంచ్ నందగిరి భాగ్యలక్ష్మి, మండల తహసీల్దార్ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మార్కెట్ కమిటీ



చైర్మన్ రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మానకొండూర్ పీఏసీఎస్ చైర్మన్ నాగిశెట్టి రాజయ్య, ఊటూరు సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, మాజీ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మద్దికుంట సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, డైరెక్టర్లు ఎర్రోళ్ల కవిత చిరంజీవి, తమ్మిశెట్టి రాజేష్, రమణ, సతీష్ కుమార్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, కనకం అశోక్, దూలం వీరస్వామి, కే. శ్రీనివాస్ రెడ్డి, రాపాక రాజేశ్వర్, ఎం.సంపత్ రెడ్డి, రామాంజనేయ, విశ్వనాథుల వీరకుమార్, దూలం దేవేంద్ర, అంజిరెడ్డి, తోట శ్రీనివాస్, బుర్ర శ్రీకాంత్, గుడాల మహేందర్, యేనగంటి శ్రీకాంత్, బండి మల్లేశం, గోపు శ్రీనివాస్ రెడ్డి, బోట్ల కిషన్, చుక్కారెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, నల్లా సూర్య, ఆర్ఐ. ప్రీతి, రైతులు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భీమేశ్వర స్వామివారిని
దర్శించుకున్న విజిలెన్స్ ఎస్పీ

వేములవాడ ప్రభాత వార్త:

కరీంనగర్ విజిలెన్స్ ఎస్పీ జి. బసవరెడ్డి బుధవారం వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు స్వాగతం పలికి వేదాశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ ఈవో రమాదేవి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఓ పెరిక శ్రీనివాస్, పర్యవేక్షకులు నరేందర్, సీనియర్ అసిస్టెంట్ నక్క తిరుపతి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు
రిఫరీగా పవార్ విజయ ఎంపిక

మల్లన్నపేట పాఠశాలకు, గొల్లపల్లి మండలానికి గర్వకారణం



గొల్లపల్లి, నవంబర్ 4 (ప్రభాతవార్త): హైదరాబాద్‌లో నిర్వహించనున్న పీఎం శ్రీ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండలం, మల్లన్నపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) పవార్ విజయ అఫీషియల్ (రిఫరీ)గా ఎంపికయ్యారు. సమగ్ర శిక్షా, తెలంగాణ ఆధ్వర్యంలో నవంబర్ 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లోని హిమాయత్ సాగర్ సమీపంలోని ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో ఈ పోటీలు నిర్వహించను న్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో మ్యాచ్‌ల నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు ఎంపికైన రిఫరీల జాబితాలో పవార్ విజయకు చోటు దక్కడం విశేషం.గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు రిఫరీగా ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేష్, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ పవార్ విజయను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలిగా క్రీడారంగంలో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం మల్లన్నపేట గ్రామంతో పాటు గొల్లపల్లి మండలానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు.



ప్రజలకు నిస్వార్థ మైన సేవలను అందించాలి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలో ప్రజలకు నిస్వార్థమైన సేవను అందించేందుకు కృషి చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. ఈ మేరకు చొప్పదండి మునిసిపాలిటీలో కో ఆప్షన్ సభ్యులు ముస్లిం సుల్తానా చాంద్ పాషా నూతనంగా ఎన్నిక రావడానికి సహకరించి చెప్పకండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ అవకాశాలు అందరికీ రావని కొందరికి వస్తాయని, కానీ అవకాశం వచ్చినవారు పదవిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, ఐదో వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

4,130 మీటర్ల ఎత్తులో జాతీయ,
జై భీమ్, పంచశీల పతాకాల ఆవిష్కరణ



మల్లాపూర్, ప్రభాతవార్త: ఓబులాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది ఎర్ర రమేష్ నేపాల్‌లోని అన్నపూర్ణ బేస్ క్యాంప్ (4,130 మీటర్లు) వరకు సాహసోపేత ట్రెక్కింగ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. సుమారు రెండు రోజులు మూడు గంటల్లో మంచు పర్వతాలు, కఠినమైన మార్గాలు, మైనస్ 5 డిగ్రీల చలిని అధిగమించి లక్ష్యాన్ని చేరుకున్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ బేస్ క్యాంప్ వద్ద భారత జాతీయ జెండా, జై భీమ్ జెండా, పంచశీల పతాకాలను ఆవిష్కరించారు. భారత దేశ గౌరవాన్ని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను, గౌతమ బుద్ధుని శాంతి, మానవతా సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతో ఈ పతాకాలను ఆవిష్కరించినట్లు ఎర్ర బుధవారం స్థానిక విలేకరులతో రమేష్ తెలిపారు.

గ్రూప్-2లో విజయం
సాధించిన స్వప్నకు ఘన సన్మానం

కథలాపూర్ డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టనున్న స్వప్న

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బత్తుల స్వప్న గ్రూప్-2లో విజయం సాధించి, శిక్షణ పూర్తి చేసుకుని జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ యాదవ్ ఆమెను, ఆమె తండ్రి బత్తుల శంకర్‌ను బుధవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ స్వప్న సాధించిన విజయం గ్రామానికి గర్వకారణమని, ఆమె కృషి, పట్టుదల యువతకు ఆదర్శమని అన్నారు. కుమార్తె విజయానికి అండగా నిలిచిన తండ్రి బత్తుల శంకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత యువత కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బురం రాజేష్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బెధుగం రాజశేఖర్, గ్రామ నాయకులు, గ్రామస్థులు పాల్గొని స్వప్నకు శుభాకాంక్షలు తెలిపారు.



ఘనంగా భగవాన్ శ్రీసత్యసాయి బాబా జన్మదినోత్సవ వేడుకలు

వైభవంగా 101 సత్యసాయి స్మరణ భజనల కార్యక్రమం

నిరుపేద పేద కుటుంబాలకు దుప్పట్లు ,నిత్యవసర సరుకులు పంపిణీ

రామగిరి ప్రభాతవార్త



లోకానికి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ మానవ విలువలను బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, బుధవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో 101వ జన్మదినోత్సవ ముందస్తు వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. కల్వచర్ల గ్రామ శ్రీసత్యసాయి భజన మండలి కన్వీనర్, సింగరేణి రిటైర్డ్ అధికారి నూక రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలో పలు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వారి స్వగృహం ఖిసాయి నిలయంఖి వేదికగా భక్తులు, సేవాదళ్ మరియు శ్రీశివరామకృష్ణ భజనమండలి సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వంలకు ఖి101 సత్యసాయి భజనలఖి కార్యక్రమం వైభవంగా సాగింది. స్వామివారి నామస్మరణతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. భక్తితో భజనల కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ టీ, భోజన వసతులను నూక రమేష్‌దంపతులు ఏర్పాటు చేశారు. భజనల అనంతరం ప్రతి నెలా నిర్వహించే నారాయణ సేవలో భాగంగా ఐదుగురు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులతో కూడిన ఖిఅమృత కలశాలఖి ప్యాకెట్లను అందజేశారు. అలాగే, చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని 21 మంది వృద్ధులకు చలి నుంచి రక్షణ కోసం దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కన్వీనర్ నూక రమేష్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన స్వామివారి పవిత్ర జన్మదినం రోజు తాను పుట్టపర్తి క్షేత్రానికి వెళ్తున్న కారణంగా, ఈ వేడుకలను ముందస్తుగా నిర్వహించినట్లు తెలిపారు. లబ్ధి పొందిన వృద్ధులందరూ స్వామివారి ఆశీస్సులతో ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ప్రతి నెల నిరుపేదలకు అందుతున్న ఈ సాయంపై లబ్ధిదారులు స్పందిస్తూ నూక రమేష్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో డాక్టర్ యం.హరికృష్ణ, సింగరేణి అధికారి పెరుమాల్ శరవణన్, మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి జిల్లా సత్యసాయి ఆధ్యాత్మిక సమన్వయకర్త క్యాతం రాజేశం, 8వ కాలనీ కన్వీనర్ కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, భజన మండలి ఇంచార్జి పారిపెల్లి మల్లయ్య, కరీంనగర్ సభ్యులు రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ రేండ్ల శారద, మాజీ సర్పంచ్ రేండ్ల ఆశోక్, సత్యసాయి సేవాదళ్ సభ్యత్వ దంపతులు గరిగంటి రాజం, గుండ శంకరయ్య, పుల్లూరి అన్వేష్, కొండ సమ్మయ్య, కందికట్ల భాస్కర్ ,వొడితెల శ్రీనివాస్, బర్ల సత్యనారాయణ, రేండ్ల రమేష్, గంట మధుసూదనరెడ్డి, తాటి రవీందర్, వేగోలపు కృష్ణస్వామి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో నల్లవెల్లి ఆనంది సత్తా

బంగారు పతకంతో జాతీయ స్థాయికి ఎంపిక

400 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ పోటీలకు అర్హత

రామగిరి ప్రభాతవార్త



క్రీడా మైదానంలో వేగానికి చిరునామాగా నిలుస్తూ కమాన్‌పూర్ యువ అథ్లెట్ నల్లవెల్లి ఆనంది రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. ఖమ్మంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అండర్-17 బాలికల విభాగంలో 400 మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకుని అందరి దృష్టిని ఆకర్షించారు.పోటీలో ప్రత్యర్థులతో హోరాహోరీగా తలపడుతూ తన వేగం, పట్టుదల, క్రీడా నైపుణ్యంతో లక్ష్యాన్ని చేరుకుని ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ విజయంతో ఆనంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికై తన ప్రతిభను మరో స్థాయికి తీసుకెళ్లారు. మధ్యప్రదేశ్‌లో ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్వహించనున్న 70వ జాతీయ పాఠశాల క్రీడల అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు.సాధనకు పట్టుదల తోడైతే విజయాలు సొంతమవుతాయని ఆనంది నిరూపించారు.రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించడమే కాకుండా జాతీయ పోటీలకు అర్హత సాధించడం ఆమె క్రీడా ప్రస్థానంలో కీలక మైలురాయిగా నిలిచింది. ఈ విజయం స్థానిక క్రీడాభిమానుల్లో ఆనందోత్సాహాలు నింపింది.జాతీయస్థాయి పోటీల్లోనూ ఆనంది తన ప్రతిభను చాటుకుని పతకం సాధించాలని, తెలంగాణతోపాటు మండలానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకురావాలని స్థానికులు, క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పన్నూరు లో సైబర్ జాగృతి దివస్

రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త



సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా విస్తరిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ, ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష ్యంగా బుధవారం పన్నూరు లో సైబర్ జాగృతి దివస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల తీరు, వాటి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా ఆన్‌లైన్ లావాదేవీలు, ఫేక్ లింకులు, నకిలీ ఫోన్ కాల్స్, ఉద్యోగాల పేరుతో మోసాలు, బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించడం వంటి పద్ధతులను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు వివరాలు, ఏటీఎం కార్డు సమాచారం, ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం, వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పంచుకోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలకు మోసపోయి డబ్బులు కోల్పోకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైనప్పుడు భయపకుండా వెంటనే స్పందించాలని, ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వాటిని నివారించవచ్చని, గ్రామస్థులు తమ కుటుంబ సభ్యులకు, పరిచయస్తులకు కూడా ఈ విషయాలను తెలియజేసి చైతన్యపరచాలని కోరారు.ప్రజల భద్రతే లక్ష ్యంగా పోలీసు శాఖ తరఫున సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ సైబర్ నేరాల రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ఎస్సై తాడవేని

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయం

ప్రజల సహకారంతో గ్రామ అభివృద్దిలక్ష ్యం సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్

రామగిరి ప్రభాతవార్త



ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించి, గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష ్యమని నాగపెల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ అన్నారు. బుధవారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కొబ్బరికాయ కొట్టి ఆమె పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించి అందరీ సహకారంతో ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, బాబురావు, నాయకులుఎల్లే రామ్మూర్తి, బండారి సదానందం, ఉప సర్పంచ్ యాసం సతీష్, కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టుకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త



ముత్తారం మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఏలువాక కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. రోడ్డు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకొని, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. కుమారస్వామి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఓడేడు మాజీ ఉప సర్పంచ్ దేవనూరి భాను కుమార్ అనారోగ్యంతో బాధ పడుతుండగా ఆయను పరామర్శించారు.అదేవిధంగా మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన దాసరి భాగ్య ఇటీవల మరణించగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు అలువోజు రవీంద్రచారి, పారుపల్లి రాజు తదితరులున్నారు.

బోధనలో ఏఐతో కొత్త ఆవిష్కరణలు

.ఉపాధ్యాయుల మేధస్సుకు సాంకేతికత తోడైతే మెరుగైన విద్య

రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ సి. పార్థసారథి



కరీంనగర్, ప్రతినిధి :

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషిస్తుందని విశ్రాంత ఐఏఎస్ అధికారి, రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ సి. పార్థసారథి అన్నారు. ఉపాధ్యాయుల మేధస్సుకు ఏఐ తోడైతే బోధన మరింత ప్రభావవంతంగా మారుతుందని పేర్కొన్నారు.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ బెటర్ లెర్నింగ్' అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని 98 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 330 మంది గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ ఏఐని సమర్థవంతంగా వినియోగించుకుంటే విద్యార్థులకు సులభంగా, ఆసక్తికరంగా పాఠ్యాంశాలను బోధించవచ్చన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ బోధనా పద్ధతుల్లోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏఐని ఉపాధ్యాయులకు సహాయక సాధనంగా ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలపై అవగాహన కల్పించాలంటే ఉపాధ్యాయులు ఏఐపై పూర్తి స్థాయి పరిజ్ఞానం కలిగి ఉండాలని చెప్పారు. మంచి బోధనా పద్ధతులను నేర్చుకుని, వాటిని ఏఐతో అనుసంధానించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యను అందించవచ్చన్నారు. ఈ సందర్భంగా ఏఐ వినియోగంపై ఉపాధ్యాయులకు ఆయన స్వయంగా అవగాహన కల్పించారు. కరీంనగర్ జిల్లాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పార్థసారథి గుర్తు చేసుకున్నారు. గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో జిల్లా అభివృద్ధితో పాటు విద్యారంగ అభివృద్ధికి తన వంతు కృషి చేశానన్నారు.విద్యార్థులకు చిన్ననాటి నుంచే ఏఐ పరిచయంకలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా తమ బోధనా పద్ధతులను మార్చుకోవాలని సూచించారు. రోజువారీ విధులను ఏఐ ద్వారా సులభతరం చేసుకునే మార్గాలను అన్వేషించాల న్నారు. ప్రభుత్వం ఏఐకి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులకు చిన్ననాటి నుంచే ఈ సాంకేతికతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఏఐపై శిక్షణ పొందిన టీచర్లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పై విస్తృతంగా అవగాహన పెంపొందించాలన్నారు. పదవ తరగతి ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై పరిజ్ఞానం మరింతగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. వర్క్ షాప్ నిర్వాహనకు కృషి చేసిన పార్థసారథి గారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఇన్‌చార్జి తిరుపతిరావు, ఎస్సీ ఈఆర్టీ డైరెక్టర్ రమేష్, ఆర్డీవో షర్మిల, ఇంచార్జ్ డీఈఓ తిరుపతిరావు, ఎస్సీ ఈఆర్టీ రిసోర్స్ పర్సన్ లక్ష్మీ ్మనాథం, విద్యాశాఖ కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, నంది శ్రీనివాస్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

క్యాప్రి గోల్డ్ లోన్స్ నూతన శాఖను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాప్రి గోల్డ్ లోన్స్ శాఖను మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఈ శాఖ ద్వారా పట్టణ ప్రజలకు,ఖాతాదారులకు వేగవంతమైన, మెరుగైన ఆర్థిక సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దయాల చంద్రకళ శంకర్,చెట్టే గంగాధర్‌లతో పాటు క్యాప్రి గోల్డ్ లోన్స్ మేనేజర్, ప్రతినిధులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్ ప్రవళిక మృతికి జగిత్యాల డిపో ఉద్యోగుల నివాళి

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



మణుగూరు డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రవళిక అకాల మరణం పట్ల జగిత్యాల డిపో ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల డిపోలో ఉద్యోగులు కొవ్వొత్తులు వెలిగించి ప్రవళికకు నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రవళిక ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

విద్యార్థుల హాజరు శాతం పెరిగేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

మేళ్ళచెర్వు నవంబర్ 4.ప్రభాతవార్త స్థానిక ప్రాథమిక పాఠశాలను పాఠశాల ఆవరణలో గల ప్రీప్రైమరీ పాఠశాలను బుధవారం మండల విద్యాధికారి షేక్ ఫాతిమా బేగం పరిశీలించారు. ప్రీప్రైమరీ పాఠశాలకు వచ్చిన టేబుల్స్, కుర్చీలు, ఆట వస్తువులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా యం.ఇ.ఓ. మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెరిగేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. మధ్యాహ్న భోజనం నాణ్యవంతంగా ఉండాలని, పాఠశాల, తరగతి గదులను ప్రతి నిత్యం పరిశుభ్రంగా ఉంచాలి, చిన్నా రులకు శ్రద్ధతో నాణ్యవంతమైన విద్యాబోధన చేయాలని కోరారు. ఈ కార్య క్రమాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

చిల్లేపల్లి సహకార సంఘానికి నూతన కమిటీ నియామకం

చైర్ పర్సన్ గా కట్టా రామారావు.....

13 మందితో నూతన కమిటీ

నేరేడుచర్ల నవంబర్ 4 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి సహకార సంఘానికి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం, చొరవతో నూతన కమిటీ నియామకమైంది, చిల్లేపల్లి సహకార సంఘం నిర్వహణను సమర్థవంతంగా చేపట్టడంతో పాటు రైతులకు మెరుగైన సహకార సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 13 మంది సభ్యులతో ప్రత్యామ్నాయ నాన్ అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీని ఏర్పాటు చేసింది.ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ బుధవారం జీవో ఆర్టీ నంబర్ 777, నేడు ఉత్తర్వులు జారీ చేసింది. నూతన పాలకవర్గం చైర్‌పర్సన్‌గా కట్టా రామారావు నియమితులయ్యారు, కమిటీ సభ్యులుగాకేశిరెడ్డి నర్సి రెడ్డి,వనం రామకోటయ్య, అనంతు రేణుక, గజగంటి ప్రవీణ్ , కారింగుల సుజాత,దోరేపల్లి లింగమ్మ ,గంటా రాఘవరెడ్డి,దిండిగాల కిరణ్ ,మాలోతు సైదా,నన్నెపంగు ఏడుకొండలు, బండ్ల నాగేశ్వరరావు ,పల్లె లింగయ్య లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు,

గత పాలకవర్గం పనితీరుపై విచారణ.....

చిల్లేపల్లి పీఏసీఎస్ గత పాలకవర్గం పనితీరుకు సంబంధించి సహకార శాఖ అధికారులు నిర్వహించిన విచారణలో పలు లోపాలు గుర్తించినట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ నివేదిక ప్రకారం సంఘానికి రావాల్సిన రూ.1,77,31,313 బకాయిల వసూలుకు అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టకపోవడం, బకాయిదారుల జాబితాను సిద్ధం చేసి ప్రచురించకపోవడం, ఆడిట్‌లో గుర్తించిన లోపాలను సరిదిద్దకపోవడం వంటి అంశాలను అధికారులుగుర్తించినట్లుఉత్తర్వుల్లో వెల్లడించారు. వీటిపై తెలంగాణ హైకోర్టు ఆదేశాలు, జిల్లా సహకార అధికారి నివేదిక, సహకార సంఘాల రిజిస్ట్రార్ ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం నూతన కమిటీ నియామకానికి నిర్ణయం తీసుకుందని వెల్లడించారు

ఆరు నెలలపాటు నూతన కమిటీ.....

ప్రస్తుత పరిస్థితుల్లో సంఘానికి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కానందున పీఏసీఎస్ కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది.నూతనంగా నియమితులైన 13 మంది సభ్యుల కమిటీ ఆరు నెలలపాటు లేదా ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు, ఏది ముందైతే అప్పటివరకు కొనసాగనుందనిఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు.

సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నవంబర్ నెల మొదటి బుధవారం నిర్వహించిన ఖిసైబర్ జాగృకత దివస్‌ఖిను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, డిజిటల్ చెల్లింపులు,ఆన్‌లైన్ షాపింగ్,డిజిటల్ అరెస్ట్,నకిలీ కస్టమర్ కేర్ పెట్టుబడి మోసాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మీ సొమ్ము,మీ క్లిక్,మీ నిర్ణయం" అనే ప్రధాన ఇతివృత్తంతో



పాటు,చెల్లింపును నిలిపివేయండి-వ్యక్తిని నిర్ధారించుకోండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.అనుమానాస్పద కాల్స్, సందేశాలు,లింకులు లేదా ఆన్‌లైన్ ఆఫర్లు వచ్చినప్పుడు తొందరపడి స్పందించ కుండా, ఒక్కక్షణం ఆగి ఆలోచించి,అధికారిక మార్గాల ద్వారా ధృవీకరించిన తర్వాతే చర్య తీసుకోవాలని కోరారు.తెలియని వ్యక్తులు పంపే లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని, ఓటిపి, పిన్, సివివి, పాస్‌వర్డ్‌లు, యూపీఐ పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు.బ్యాంకు అధికారులు లేదా పోలీసుల పేరుతో ఫోన్ చేసి భయపెట్టే మోసగాళ్లను నమ్మి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు వెల్లడించవద్దని స్పష్టం చేశారు.ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, సంబంధిత వెబ్సైట్ అలాగే ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మోసం జరిగిన వెంటనే స్పందించి ఫిర్యాదు చేయడం వల్ల కోల్పోయిన నగదును నిలిపివేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

రాజేశం గుట్ట ఫిల్టర్ బెడ్‌పై అధికారుల పర్యవేక్షణ ఏది

నాలుగు రోజులుగా మోటార్ మరమ్మతులు పెండింగ్.

ప్రజలకు తాగునీటి ఇబ్బందులు

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి వెంటనే నీటి సరఫరా పునరుద్ధరించాలి

మున్సిపల్ వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ - మునిరోద్దీన్ (మున్నా)

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..: పట్టణ ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే రాజేశం గుట్ట ఫిల్టర్ బెడ్‌లో మోటార్ మరమ్మతులు నాలుగు రోజులుగా పెండింగ్‌లో ఉండటంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కీలకమైన నీటి సరఫరా వ్యవస్థలో సమస్య తలెత్తినా అధికారులు పట్టించు కోకపోవడంపై మున్సిపల్ వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ - మునిరోద్దీన్ (మున్నా) ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణ ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉందని, ఇంతటి కీలకమైన ఫిల్టర్ బెడ్‌పై మున్సిపల్ కమిషనర్, డీఈ, ఏఈ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. మోటార్ల పనితీరు, సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో



పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బందిపైనే పూర్తిగా ఆధారపడటం సరికాదని, నీటి సరఫరా వ్యవస్థ నిర్వహణలో ఏఈ లేదా వర్క్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి తప్పని సరిగా పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం చోటుచేసుకుంటే ప్రజల్లో యంత్రాంగంపై, పాలకవర్గంపై అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. మున్సిపల్ చైర్మన్, కమిషనర్ వెంటనే స్పందించి మోటార్ మరమ్మతులు పూర్తి చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు.భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఫిల్టర్ బెడ్‌పై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరాయంగా తాగునీరు అందించాలని మున్నా విజ్ఞప్తి చేశారు.

దేశ ప్రయోజనాలే లక్ష్యం..

బీజేపీ వైపు ప్రజల అడుగులు!

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్లా మనోహర్ రెడ్డి

కాసులపల్లిలో వివిధ పార్టీల నుంచి సుమారు 200 మంది చేరిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:

దేశ భద్రత, సమైక్యత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న పార్టీ బీజేపీ అని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్లా మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం కాసులపల్లిలో కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీలకు చెందిన సుమారు 200 మంది యువత, మహిళలు, గ్రామ పెద్దలు బీజేపీ కండువా కప్పుకున్న కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, దేశ రక్షణకు తీసుకుంటున్న నిర్ణయాలు ఇతర పార్టీలకు చెందిన వారిని ఆకర్షిస్తున్నాయని చెప్పారు. నేషన్ ఫస్ట్ విధానంతో దేశ హితానికే బీజేపీ కృషి చేస్తోందని వివరించారు. కాసులపల్లి



గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో చేరికలు చోటుచేసుకోవడం పార్టీ పట్ల ప్రజల ఆదరణకు సంకేతమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో అధికారంలోకి వచ్చినప్పటికీ తాగునీరు, సాగునీరు వంటి మౌలిక అవసరాలను ప్రజలకు అందించలేకపోయిందని విమర్శించారు. గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆరఎస్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కుటుంబాల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్వగ్రామమైన కాసులపల్లిలోనే బీజేపీలోకి పెద్ద ఎత్తున ప్రజలు రావడం రాజకీయంగా చర్చనీయాంశమైందన్నారు. 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ తన సొంత గ్రామ సమస్యలను పరిష్కరించలేకపోయారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు, పెన్షన్లు, వైద్య సదుపాయాలు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుత, మాజీ ఎమ్మెల్యేలు ఒకరిపై మరొకరు అవినీతి ఆరోపణలు చేసుకోవడం కాకుండా లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమై తమ నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ చేశారు. కమీషన్లు వచ్చే పనులకే ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఉపయోగపడే రోడ్ల నిర్మాణాన్ని విస్మరిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సేవ చేయాల్సిన నాయకులు తమ వ్యాపారాలు, ఆస్తులను కాపాడుకునేందుకు రాజకీయాలను వాడుకుంటున్నారని మండిపడ్డారు. బీజేపీ ఆధ్వర్యంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తామని, పేదలకు ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు అందేవరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికార బలం పెరిగి కాషాయ జెండా ఎగురుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమాన్ని కోరుకునే వారు బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. గద్దల రాజు, అమరబండ సతీష్, కోలిపాక శేఖర్, అమరగొండ ప్రదీప్, బిరుదు మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధుల వరద..

పెద్దపల్లిని సుందరంగా తీర్చిదిద్దుతాం!

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. పట్టణంలోని 5వ వార్డులో రూ.3.85 కోట్లు, 9వ వార్డులో రూ.2.45 కోట్లు, 10వ వార్డులో రూ.3.24 కోట్లు, 11వ వార్డులో రూ.2.93 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.పట్టణ అభివృద్ధికి రూ.62.23 కోట్ల నిధులుఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణానికి రూ.62.23 కోట్ల యూఐడీఎఫ్ నిధులు మంజూరు చేయించామని, వీటితో పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, అభివృద్ధి పనుల గురించి ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆస్తుల విధ్వంసాన్ని ప్రతిఘటించాలి

కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా కార్మికులు, ప్రజలు ఉద్యమించాలి

టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి

గోదావరిఖని,ప్రభాతవార్త:

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రభుత్వ, ప్రజా ఆస్తులను కూల్చివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను కార్మికులు, ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖనిలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో ఆర్జీ1 ముఖ్య నాయకుల సమావేశం వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాదాసు రామమూర్తి మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి చిహ్నంగా నిర్మించిన పైలాన్‌ను ఎలాంటి బహిరంగ చర్చ లేకుండా కూల్చివేయడం ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు. పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహంతో పాటు ప్రధాన కూడళ్లలోని విగ్రహాలు, ప్రమాదకర నిర్మాణాల విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరాదని సమావేశం డిమాండ్ చేసింది. రాజకీయ పార్టీలతో పాటు రామగుండం పాలకవర్గ ప్రజాప్రతినిధులతో చర్చించి ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరింది.సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య, కేంద్ర అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, పోలాడి శ్రీనివాసరావు, దూట శేషగిరి, కొండ్ర అంజయ్య, ఉప్పులేటి తిరుపతి, వాసర్ల జోసెఫ్, ఏ.గోపి, సంపత్, మల్లేష్ పాల్గొన్నారు.

డిసెంబర్ 1 నుంచి డిజిటల్ రికార్డుల నిర్వహణ..

శాఖల వారీగా నోడల్ అధికారుల నియామకం

అధికారులకు జిల్లా కోశాధికారి కే. రమేష్ దిశానిర్దేశం

నవంబర్ 7లోగా ఈహెచ్ఆర్ఎంఎస్‌లో ఉద్యోగుల వివరాలు నమోదు చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ కార్యాలయాల్లో పరిపాలనా రికార్డుల నిర్వహణను డిజిటల్ విధానంలోకి తీసుకురావాలని, ఉద్యోగులందరూ తమ వివరాలను గడువులోగా నమోదు చేసుకోవాలని జిల్లా కోశాధికారి కే. రమేష్ ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులకు ఈహెచ్ఆర్ఎంఎస్, ఈ శాంక్షన్ మాడ్యూళ్లపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల వ్యక్తిగత వివరాలు, పరిపాలనా సంబంధిత రికార్డులను డిజిటలైజ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అక్టోబర్ 17న మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.ప్రతి ఉద్యోగి తన ఈహెచ్ఆర్ఎంఎస్ వ్యక్తిగత ఖాతాలోకి ప్రవేశించి అవసరమైన సమాచారాన్ని నవంబర్ 7వ తేదీలోగా నమోదు చేయాలని సూచించారు. శాఖలవారీగా ఒక నోడల్ అధికారిని నియమించి, ఉద్యోగుల వివరాల నమోదుతో పాటు డిజిటలైజేషన్ ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. ఉద్యోగులందరికీ మాడ్యూళ్ల వినియోగంపై అవగాహన కల్పించి, నిర్ణీత సమయంలో ప్రక్రియను పూర్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి అన్ని ప్రభుత్వ శాఖల్లో డిజిటల్ రికార్డుల నిర్వహణ పూర్తిస్థాయిలో అమలుకావాలని, ఆలోగా అవసరమైన సన్నాహాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సౌకర్యం కోసం 50 బెంచీలు

అప్పన్నపేట బడికి ఎంకే ఫౌండేషన్ అండ !

ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బెంచీల అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యార్థులు మెరుగైన వసతుల మధ్య చదువుకునేలా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన సహకారం ఎప్పటికీ కొనసాగుతుందని ఎమ్మెల్సీ, ఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మల్క కొమరయ్య తెలిపారు. పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఫౌండేషన్ తరఫున 50 బెంచీలను విరాళంగా అందించారు. పాఠశాలలో విద్యార్థులకు కూర్చునేందుకు తగిన బెంచీలు లేవని సమాచారం అందడంతో వెంటనే స్పందించి ఈ సదుపాయాన్ని కల్పించారు. మల్క కొమరయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడిగా, ఎమ్మెల్సీగా, డీపీఎస్ ప్రో వైస్ చైర్మన్‌గా, శాసన మండలిలో బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు



పాల్గొన్నారు. తాను పదో తరగతి వరకు ఇదే పాఠశాలలో చదువుకున్నానని, బంధంపల్లి నుంచి అప్పన్నపేటకు రోజూ 5 కిలోమీటర్లు నడిచి వచ్చి విద్యను అభ్యసించేవాడినని మల్క కొమరయ్య గుర్తుచేసుకున్నారు. తనకు చదువు నేర్పిన బడి అభివృద్ధికి సహకరించడం రుణం తీర్చుకునే బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థిగా పాఠశాల అభ్యున్నతికి అవసరమైన సహాయాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని చెప్పారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఈ పాఠశాలకు స్కూల్ ఆర్చ్, గేటును కూడా అందించి తన వంతు సహకారం అందించారు. తాజాగా 50 బెంచీలు సమకూర్చడంతో పాఠశాల యాజమాన్యం, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎంకే ఫౌండేషన్, మల్క కొమరయ్యకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లోనూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములవుతామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

కామ్రేడ్ తాళ్లపల్లి రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్లపల్లి రమేష్ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను సీపీఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి పరామర్శించారు. రమేష్ మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అతని భార్య సుష్మ ముగ్గురు పిల్లలను అలాగే కుటుంబ సభ్యులు సిపిఐ జిల్లా నాయకులు తాళ్లపల్లి మల్లయ్య తాళ్లపల్లి లక్ష్మణ్ తాళ్లపల్లి శంకర్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కుటుంబం తాతల తండ్రుల నుండి కమ్యూనిస్టు పార్టీలో పని చేశారని ఈ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం రామగుండం కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య ఎఆర్టిసి జీడికే కార్యదర్శి చంద్రశేఖర్ ఆజాద్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

ఓదెల,ప్రభాతవార్త

ఓదెల మండలంలోని ఉప్పరపల్లి,గోపరపల్లి, హరిపురం, పిట్టలఎల్లయ్య పల్లి, కొలనూరు, లంబాడి తండ, నాంపానిపల్లి గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాబోయే రోజుల్లో నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని యాసంగిలో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి సర్పంచులు కొప్పుల పద్మా రవి, మద్దేనవేణి రవి గ్యారవేణి నాగరాజు పల్లె కనకయ్య గుగులోత్ నిమ్మ గంగిశెట్టి ప్రభాకర్,డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సులు

ఓదెల,ప్రభాతవార్త:

ఎల్ నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంపై పడే ప్రభావాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇందుర్తి, పోత్కపల్లి, అబ్బిడిపల్లి, కనగర్తి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయా గ్రామాల్లో రైతులకు ఎల్ నినో ప్రభావంపై వివరించారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యత తక్కువగా ఉన్నందున వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేసుకునే ఇతర పంటలను ఎంచుకోవాలని సూచించారు.